News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in


సంపుటి : 02 | సంచిక :31 | ఖమ్మం | ఆదివారం,మార్చి 17, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



- లోక్ సభ, 4 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల
- ఏపీలో లోక్ సభ, శాసనసభ.. టీఎస్ లో లోక్ సభ ఎన్నికలు
- సార్వత్రిక ఎన్నికలకు మోగిన నగారా
- ఏడు దశల్లో లోక్ సభ ఎన్నికలు
- ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన సీఈసీ రాజీవ్ కుమార్
- నిన్నటి నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి!
- ఏపీ, తెలంగాణల్లో ఒకే రోజు ఎన్నికలు

# నగారా మోగింది..
# కోడ్ కూసింది



## ఏపీ, తెలంగాణల్లో మే 13న పోలింగ్.. జూన్ 4న కౌంటింగ్

దేశ వ్యాప్తంగా ఎన్నికల నగారా మోగింది. లోక్ సభ ఎన్నికలతో పాటు, 4 రాష్ట్రాలకు ఎన్నికలు జరగనున్నాయి. 7 విడతల్లో జరిగే లోక్ సభ ఎన్నికలు ఏప్రిల్ 19 నుంచి ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 19న అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల్లో లోక్ సభతో పాటు అసెంబ్లీకి కూడా ఎన్నికలు జరుగుతాయి. తెలుగు రాష్ట్రాలైన ఏపీ, తెలంగాణ విషయానికి వస్తే... ఒకే రోజున మే 13న ఎన్నికలు జరగనున్నాయి. ఏపీలో పార్లమెంట్, అసెంబ్లీకి పోలింగ్ జరగనుండగా... తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు జరుగుతాయి. తెలంగాణలో ఇటీవలే అసెంబ్లీ ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. జూన్ 4న కౌంటింగ్ జరుగుతుంది. మరోవైపు ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో... దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది



# అవినీతిపరులను వదలం

- వారి భరతం పట్టి.. ప్రజాధనాన్ని కక్కిస్తాం
- ఇందుకు తెలంగాణ ప్రజల మద్దతు కావాలి
- కాంగ్రెస్‌ది 2జీ, బీఆర్ఎస్‌ది ప్రాజెక్టుల స్కాం
- కేంద్రంలో మేం మళ్లీ వస్తే ఇక్కడ కాంగ్రెస్‌ను ఇష్టారాజ్యంగా వ్యవహరించనివ్వం
- తెలంగాణ కలలను బీఆర్ఎస్, కాంగ్రెస్ చిదిమేశాయి.. రాష్ట్రం నలిగిపోతోంది
- అవినీతిని ఇతర రాష్ట్రాలకు విస్తరించాయి
- దళిత డిప్యూటీ సీఎంను అవమానిస్తున్నారు
- నాగర్‌కర్నూల్ సభలో ప్రధాని మోదీ

వివరాలు 2లో..

బీఎస్పీకి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజీనామా..

## బీఆర్ఎస్ లోకి ప్రవీణ్

- తెలంగాణ రాజకీయాల్లో మరో సన్నివేశం
- ఇటీవలే బీఆర్ఎస్ తో బీఎస్పీ పొత్తు
- ఇంతలోనే బీఎస్పీకి గుడ్ బై చెప్పిన ప్రవీణ్



వివరాలు 2లో..

## వైఎస్ వారసురాలు షర్మిలే!




- ఏపీ రాజధాని ఎక్కడుందో చెప్పలేని దుస్థితి
- రాహుల్‌ను పీఎం చేయడం వైఎస్ కల.. ఆ కల కోసం పనిచేస్తున్న షర్మిల
- పోలవరం ప్రాజెక్టు పూర్తి కాలేదు, హోదా రాలేదు, రాజధాని లేదు..
- నీలం, ఎన్టీఆర్, వైఎస్ వంటి నేతలు ఏలిన గడ్డ ఇది
- ఆంధ్రులకు అన్యాయంపై వారు ఢిల్లీని నిలదీశారు.. ఇప్పుడేమో వంగి దండాలు
- మోదీని నిలదీసే నేతలు లేరు.. విశాఖ ఉక్కు జోలికి ఎవరినీ రానివ్వం
- సాటి తెలుగువాడిగా ఆంధ్రకు అండగా ఉంటా.. విశాఖ 'ఉక్కు' సభలో రేవంత్

**సీకే న్యూస్ హైదరాబాద్ :** ఏపీలో ప్రజ ల అండదండలు ఉన్నప్పటికీ ప్రశ్నించే గొంతుకలు మూ గబోయా యని తెలంగాణ సీఎం ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు, జగన్ పాలకులు కావాలని అనుకుంటున్నారే తప్ప.. ప్రశ్నించే గొంతుకలు కావాలనుకోవ డం లేదని దుయ్యబట్టారు. ఏపీ నాయకులకు

వివరాలు 2లో..

## కవితకు వారం రోజుల ఈడీ కస్టడీ

- ఢిల్లీ మద్యం కేసులో కవిత కీలక వ్యక్తి: రిమాండ్ రిపోర్టులో ఈడీ
- సౌత్ లాబీ పేరుతో లిక్కర్ కేసులో ఆమె కీలకంగా వ్యవహరించారని పేర్కొన్న ఈడీ
- ఆమ్ ఆద్మీ పార్టీకి రూ.100 కోట్లు ఇవ్వడంలో కవితనే కీలక సూత్రధారి అని వెల్లడి
- కవితకు బినామీగా రామచంద్రపిళ్లై వ్యవహరించినట్లు పేర్కొన్న ఈడీ



వివరాలు 2లో..

## వైసీపీ అసెంబ్లీ అభ్యర్థుల జాబితా విడుదల..

- ఇడుపులపాయ నుంచి అభ్యర్థుల జాబితాను ప్రకటించిన వైసీపీ
- అభ్యర్థుల పేర్లను చదివిన ధర్మాన ప్రసాదరావు
- 32 మంది అభ్యర్థులను పక్కన పెట్టిన జగన్



వివరాలు 2లో..

ప్రభుత్వాన్ని పడగొట్టాలని ఆలోచన చేస్తే

## మీ పక్కన మీ బట్టలు కూడా ఉండవ్



- మా ప్రభుత్వాన్ని పడగొట్టాలనుకుంటే నేను సిద్ధం... మీరు నిద్రలేచే లోపు మీ పక్కన ఎవరూ ఉండరని వార్నింగ్
- నన్ను నా పని చేయనిస్తే ప్రతిపక్షాలుగా మీ పని మీరు చేసుకోవచ్చునని సూచన
- పడగొట్టేది ఉంటే చెప్పండి... అప్పుడు పరిణామాలు ఏమిటో నేను చెబుతానని హెచ్చరిక

వివరాలు 2లో..

# వైఎస్ వారసురాలు షర్మిలే!

**- మొదటి పేజి తరువాయి**

ప్రశ్నించేతత్వం లేనందునే ఈ రాష్ట్రం విడిపోయి పదేళ్లయినా పో లవరం పూర్తి కాలేదనీ, ప్రత్యేక హోదా రాలేదనీ, అమరావతి రాజధాని నిర్మాణం జరగలేదనీ అన్నారు. ఢిల్లీ వెళ్లి వంగి వంగి నమస్కారాలు పెట్టేవారున్నారు తప్ప ఏపీ లో ప్రధాని మోదీని నిలదీసే నాయకులు ఎవరూ లేరని వ్యాఖ్యానించారు. శనివారం రాత్రి విశాఖ ఉక్కునగరంలో ని తృష్ణా మైదానంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ న్యా య సాధన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మా ట్లాడారు. భౌగోళికంగా రెండు రాష్ట్రాలుగా విడిపోయినా తెలుగు వారికి ఎక్కడ అన్యాయం జరిగినా అందరూ కలిసి పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కురుక్షేత్రంలో కౌరవులు, పాండవుల మధ్య యుద్ధం జరిగింద ని, కానీ తమపైకి ఎవరైనా వస్తే వారు 105 మంది ఏక మై పోరాటాలు చేశారన్నారు. 32 మంది ప్రాణత్యాగాల తో సా?ధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని అదానీకి ప్రధాని మోదీ విక్రయిస్తుంటే పహిల్వాన్‌లమని చెప్పుకొంటున్న నాయకులు ప్రశ్నించడం లేదని విమర్శించా రు. "ఆంధ్రప్రదేశ్ అంటే దివంగత నేతలు నీలం సంజీవరెడ్డి, నందమూరి తారక రామారావు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, వెంకయ్యనాయుడు గుర్తుకొస్తారు. వారి హయాం లో ఢిల్లీలో తెలుగు రాష్ట్రాలకు సంబంధించి అన్యాయం జరిగితే నిలదీసేవారు. ప్రస్తుతం ప్రశ్నించే నాయకులు ఏపీలో లేరు" అని అన్నారు.

**రేవంత్‌రెడ్డి ఇంకా ఏమన్నారంటే..**

"విశాఖ సభకు నేను వస్తున్న విషయం తెలుసుకున్న కొంతమంది మిత్రులు.. ఏపీలో కాంగ్రెస్ లేనందున సభ విఫలం అవుతుందని హెచ్చరించారు. అయితే ఏపీలో వైఎస్ వారసురాలు ఉన్నందున తప్పకుండా ఇక్కడి ప్రజ లు ఆమెను ఆశీర్వదిస్తారనే ?ధైర్యంతో వచ్చాను. నా మనస్సులో ఉన్న విధంగానే ఇక్కడ సభకు హైదరాబాద్‌లో కాంగ్రెస్ సభ మాదిరిగానే భారీగా ప్రజలు తరలిరావడం ఎంతో ఆనందాన్నిచ్చింది. ఉమ్మడి ఏపీలో వైఎస్ ప్రజల పక్షాన గొంతుకై చేవెళ్ల నుంచి ఇచ్ఛాపురం వరకు పాదయాత్ర చేసి 2004లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంతోపాటు కేంద్రంలో యూపీఏ ఏర్పాటుకు ప్రధాన కారణమయ్యారు. రాజశేఖర్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం వంటి పథకాలు ప్రారంభించారు"

**ఈ 'మోతగాళ్లు' ఏమీ చేయలేరు..**

"ఏపీలో మోదీకి సొంత బలం, బలగం లేవు. ఇక్కడు న్న ప్రాంతీయ పార్టీల నాయకులే ఆయనకు అన్నీ. బీజేపీ అంటే బాబు, జగన్, పవన్. వారిలో ఎవరు గెలిచి నా ఢిల్లీ వెళ్లి మోదీ చంకెక్కుతారేగానీ, ఆయనను నిలదీ సే పరిస్థితి ఉండదు. మోదీని నిలదీసే నాయకులు కా వాలి. ముత్యాలముగ్గు సినిమాలో రావుగోపాలరావు పక్క న మోతగాళ్ల మాదిరిగా.....ప్రధాని చుట్టు జగన్, చంద్రబాబు తయారయ్యారు. అటువంటి వ్యక్తిని నిలదీయాల్సిన సమయం వచ్చింది."

**వైఎసఆర్ అంటే వై షర్మిలారెడ్డి..**

"రాజశేఖర్‌రెడ్డి తన జీవితకాలంలో ఎన్నడూ బీజేపీతో అంట కాగలేదు. లౌకికవాద శక్తులకు అండగా ఉన్నారు. ఇప్పుడు వైఎస్ వారసులమని చెప్పుకొంటున్న వ్యక్తులు మతోన్మాద శక్తులకు అండగా ఉంటున్నారు. మణిపూర్ లో మారణకాండపై ఇక్కడి పాలకుడు మౌనం పాటిస్తే, ఒక్క షర్మిల మాత్రమే ఆ విషయం ప్రస్తావించారు. మోదీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గోధ్రాలో జరిగిన మారణకాండను నాడు ప్రతిపక్ష నేత హోదాలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నిలదీశారు. మతోన్మాద శక్తులకు వత్తాసు పలికే వ్యక్తులెవరూ వైఎస్ వారసులు కాబోరు. షర్మిలాయే వైఎస్ రాశేఖర్‌రెరెడ్డి వారసురాలు. ఆమె పేరులోనే వైఎసఆర్ ఉంది. వైఎసఆర్ అంటే వై షర్మిలారెడ్డి"

**కాంగ్రెస్ జెండా పాతి తీరుతాం..**

"1978లో రాజశేఖర్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుంచీ కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారు. ఇప్పుడు ఆయన కుమార్తె ఆంధ్ర ప్రజల కష్టాలు చూసి చలించిపోయారు. తెలంగాణలో ఉన్న ఆమె, ఆంధ్రాలో కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తానని చెప్పినప్పుడు నిండు మనస్సుతో ఆశీర్వదించాను. కొందరు పాలకులు అచ్చోసిన ఆంబోతుల్లా వ్యవహరిస్తూ ప్రజలకు మేలు కంటే కీడే ఎక్కువ చేస్తున్నారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కేంద్రం అమ్మితే ఊరుకనే ప్రసక్తే లేదని ఢిల్లీ పెద్దలను నిలదీసే నాయకు లు కావాలి. అందుకు షర్మిల తగిన వ్యక్తి. జగన్, బాబు, పవన్‌కు మోదీ ముందు నిలబడే శక్తి ఉందా? వచ్చే ఎన్నికల్లో ఏపీలో 5 ఎంపీ, 25 ఎమ్మెల్యే స్థానాలు ఇస్తే విశాఖ ఉక్కును కాపాడుకుంటాం. ఈ కర్మాగారం దరిదాపులకు ఎవరూ వచ్చే సాహసం చేయబోరు. భవిష్యత్తులో షర్మిల సీఎం అవుతారు ఎన్నికల ప్రచారంలో భాగంగా మరోసారి ఆంధ్రప్రదేశ్‌కు వస్తాను."

# వైసీపీ అసెంబ్లీ అభ్యర్థుల జాబితా విడుదల..

వైయస్ఆర్ జిల్లా: ఎప్పుడూ చూడని విధంగా దేవుడి దయతో సామాజిక న్యాయం అన్నది మాటల్లోనే కాదు.. చేతల్లో కూడా చేసి చూపించగలిగాం అని చెప్పడానికి సంతోషపడుతున్నానని వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఇడుపులపాయలో వైయస్ఆర్ ఘాట్ వేదికగా పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో ప్రకటన వెలువడింది. ఈ సందర్భంగా వైయస్ జగన్ మాట్లాడారు.

సీఎం వైయస్.జగన్ ఏమన్నారంటే...

ఈరోజు రిలీజ్ చేస్తున్న ఈ లిస్టు 25 పార్లమెంటులకు, 175 అసెంబ్లీ స్థానాలకు సంబంధించినది. ఇందులో ఒకే ఒక స్థానం అనకాపల్లి ఎంపీ ఒక్కటి పెండింగ్ పెట్టాం. మిగతావి లిస్ట్ అనౌన్స్ అయినట్లే.

ఎప్పుడూ చూడని విధంగా దేవుడి దయతో సామాజిక న్యాయం అన్నది మాటల్లోనే కాదు.. చేతల్లో కూడా చేసి చూపించగలిగాం అని చెప్పడానికి సంతోషపడుతున్నాను.

50 శాతం కచ్చితంగా నా...నా..నా అని సంబోధిస్తూ ఎస్సీలకు, ఎస్టీలకు, బీసీలకు, మైనార్టీలకు కచ్చితంగా అమలయ్యేలా ఏకంగా చట్టం చేసిన ప్రభుత్వం మనది. ఇది నామినేషన్ పదవుల్లోనూ, నామినేషన్‌పై ఇచ్చే కాంట్రాక్టుల్లోనూ చట్టం చేసి మనమే అమలు చేశాం.దాన్ని మనస్ఫూర్తిగా.. స్ఫూర్తిగా తీసుకుంటూ ఈరోజు 50 శాతం అంటే 175 అసెంబ్లీ, 25 ఎంపీ స్థానాలు అయితే... మొత్తం ఈరోజు 200 స్థానాలకు గానూ 100 స్థానాలు అంటే 50 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, నా..నా.. అని పిలుచుకుంటూ 50 శాతం సీట్లు ఏకంగా వీరికే ఇవ్వగలగడం ఇది చరిత్రలో, ఆంధ్ర రాష్ట్ర హిస్టరీలో ఎప్పుడూ కనీవినీ ఎరుగని ఘట్టం.

ఈరోజు 200 స్థానాలకు గానూ ఏకంగా 59 స్థానాలు బీసీలకే కేటాయింపులు చేశాం. 175 అసెంబ్లీ స్థానాలకు 48 అసెంబ్లీ స్థానాలు, 25 ఎంపీ స్థానాలకు గానూ 11 స్థానాలు బీసీలకే కేటాయింపులు జరిగింది. మహిళలకు ఇంతకుముందుకన్నా బెటర్ గా చేశాం. ఇది కూడా నాకు సంతృప్తిని కలిగించడం లేదు. వచ్చే ఎన్నికలు వచ్చే సరికి ఇంకా వేగంగా అడుగులు వేయించే కార్యక్రమం చేస్తున్నాం. 200 స్థానాలకు 22 స్థానాలు అంటే 12 శాతం అక్కచెల్లెమ్మలకు ఇవ్వగలిగాం. ఇది పూర్తిగా సంతృప్తిగా కలిగించే అంశం కాకపోయినప్పటికీ... లాస్ట్ టైమ్ కన్నా బెటర్ గా చేశాం. బహుశా ఏ ఇతర పార్టీకన్నా బెటర్‌గానే ఉంటుందనుకుంటున్నాను. గతసారి 19ఇస్తే ఈసారి 24 దాకా తీసుకుపోగలిగాం. ఇది కూడా ఒక విశేషం అనే చెప్పాలి.

కానీ వచ్చే ఎన్నికలు వచ్చేటప్పటికి ఇంకా పెద్ద సంఖ్యలో నంబర్లు ఇచ్చే కార్యక్రమం జరుగుతుంది.

ఇవాళ విడుల చేసిన జాబితా 200 మందిలో ఏకంగా 77 శాతం మంది ఎమ్మెల్యేలు, ఎంపీలు.. గ్రాడ్యుయేట్లు, ఆపై చదువులు చదివిన వారు.

ఎమ్మెల్యేలకు సంబంధించి 175 మంది ఎమ్మెల్యేలకు గానూ 75 శాతం గ్రాడ్యుయేట్లు, ఆ పై చదువులు చదివిన వారిని మనం ఎంపిక చేయగలిగాం. మైనార్టీలకు ఇంతకు ముందు 5 స్థానాలిస్తే ఇవాళ 7 స్థానాలకు పెంచగలిగాం.

మొత్తం మీద 50 శాతం నా..నా...నా అని పిలుచుకుంటూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఇవ్వడం చరిత్రలో నిలిచిపోయే ఘట్టం.

ఈ ఎన్నికల్లో దాదాపు 81 స్థానాల్లో ఎమ్మెల్యేల మార్పు, 18 ఎంపీ స్థానాలు కూడా మార్పు జరిగింది. దాదాపుగా 99 స్థానాలు అంటే 50 శాతం స్థానాల్లో మార్పులు చేశాం. ఇది కూడా చరిత్రలో నిలిచిపోయే ఘట్టమే.

ఈ స్థాయిలో మార్పులు చేయగలిగిన ధైర్యం ఎవరికీ ఉండకపోవచ్చేమో. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ధైర్యం ఉందని, ప్రజల మీద ఆ మేరకు నమ్మకం ఉందని కూడా చెప్పడానికి సంతోషపడుతున్నాను.

# అవినీతిపరులను వదలం

ప్రధాని నరేంద్రమోదీ మరోసారి కాంగ్రెస్, బీఆర్ఎసపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఆ రెండూ కుటుంబ పార్టీలు అని, కుటుంబ పాలనలో అవినీతి భాగస్వామ్యం బలంగా ఉంటుందని అన్నారు. 70 ఏళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్, పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ఆర్థిక విధ్వంసం సృష్టించాయని ఆరోపించారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 2జీ కుంభకోణం చేస్తే.. ఇక్కడ బీఆర్ఎస్ సాగునీటి ప్రాజెక్టుల్లో అవినీతికి పాల్పడిందన్నారు. రెండు పార్టీలు అక్రమ దందాలకు, భూ మాఫియాకు మద్దతిస్తున్నాయని ధ్వజమెత్తారు. వీరి అక్రమాలు రాష్ట్ర సరిహద్దులు కూడా దాటుతున్నాయన్నారు. బీఆర్ఎస్ ఇతర రాష్ట్రాలకు వెళ్లి అత్యంత అవినీతిమయమైన పార్టీలతో కలిసిందని, ఆ నిజాలు ఇప్పుడు బయటికొస్తున్నాయని చెప్పారు. అవినీతిపరులను ఏ ఒక్కరినీ వదలబోమని, వారి భరతం పట్టి ప్రజాధనాన్ని కక్కిస్తామని ప్రకటించారు. అందుకు తెలంగాణ ప్రజల సహకారం కావాలన్నారు. శనివారం నాగర్ కర్నూల్‌లో బీజేపీ నిర్వహించిన విజయ సంకల్ప సభలో మోదీ పాల్గొని మాట్లాడారు. "గత పదేళ్లలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్యలో తెలంగాణ నలిగిపోయింది. రెండు పార్టీలు రాష్ట్ర ప్రజలు కన్న కలలను కూల్చాయి. గత పదేళ్లు రాష్ట్రాన్ని బీఆర్ఎస్ లూటీ చేస్తే.. ఇప్పుడు కాంగ్రెస్ సిద్ధమవుతోంది. రాష్ట్రాన్ని నాశనం చేసేందుకు ఐదేళ్లు చాలు. మేము కేంద్రంలో మళ్లీ అధికారంలోకి వస్తే ఇక్కడ కాంగ్రెసను ఇష్టారాజ్యంగా వ్యవహరించనివ్వం" అని ప్రధాని మోదీ అన్నారు. దేశానికి తెలంగాణను 'గేట్‌వే ఆఫ్ సౌత్'గా చెబుతారని పేర్కొన్నారు. "గత పదేళ్లలో రాష్ట్రానికి సహకరించాం. మీకు సేవ చేయాలంటే ఇక్కడ బీజేపీ అభ్యర్థులను గెలిపించాలి. మీ ఆశయాలను నెరవేర్చేందుకు నేను రాత్రింబవళ్లు కష్టపడతాను" అని మోదీ చెప్పారు.

**లూటీ తప్ప కాంగ్రెస్ ఏమీ చేయదు..**

ఏడు దశాబ్దాల్లో కాంగ్రెస్ లూటీ తప్ప దేశానికి ఏమీ చేయలేదని, తెలంగాణను కూడా అభివృద్ధి చేయదని మోదీ అన్నారు. గతంలో గరీబీ హఠావో అని కాంగ్రెస్ నినాదం ఇస్తే.. పేదరికం తగ్గిందా? అని ప్రశ్నించారు. పదేళ్ల క్రితం బీజేపీ ప్రభుత్వం రావడంతో పేదలకు బ్యాంకు ఖాతాలు వచ్చాయని, మరుగుదొడ్లు, తాగునీరు, ఇళ్లు, వ్యాక్సినేషన్ వచ్చిందని తెలిపారు. తొలిసారి అనేక గ్రామాలు విద్యుత్తును చూశాయని, 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటికి వచ్చారని, ఇలాంటి మార్పు తెలంగాణలోనూ రావాలని అన్నారు. "మీ ఓట్లతో కుటుంబం కోసం బ్యాంకు బ్యాలెన్స్ పెంచుకోను. 140 కోట్ల మంది ప్రజలే నా కుటుంబం. ఒక్కరోజు కూడా నేను నా కోసం ఉపయోగించుకోలేదు. దేశ ప్రజల కోసమే కష్టపడుతున్నాను. మోదీ చెప్పాడంటే చేసి చూపిస్తాడు. ఆర్టికల్ 370ని రద్దు చేస్తామని, అయోధ్యలో రామమందిరం నిర్మిస్తామని, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తామని చెప్పాం. చేసి చూపించాం. ఇది మోదీ గ్యారంటీ" అని ప్రధాని మోదీ అన్నారు. తెలంగాణలో పేదల కోసం కోటి మందికి బ్యాంకు ఖాతాలు తెరిచామని, ఏడాదికి రూ.20 నామమాత్ర ప్రీమియంతో కోటి మందికి బీమా కల్పించామని చెప్పారు. 67 లక్షల మంది చిరుద్యోగులకు ముద్రా రుణాలు అందించామని, 80 లక్షల మందికి ఆయుష్మాన్ భారత్ పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో మాదిగ కులస్తుల అభివృద్ధి కోసం ప్రణాళిక రచిస్తున్నామన్నారు.

**దళిత ఉప ముఖ్యమంత్రిని అవమానించారు..**

గత పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలతో ఎక్కువ లబ్ధి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు, మహిళలకు చేకూరిందని ప్రధాని తెలిపారు. ఈ పథకాలను ఎక్కువగా కాంగ్రెస్, బీఆర్ఎస్ లాంటి అవినీతి, కుటుంబ పార్టీలు వ్యతిరేకించాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను రెండు పార్టీలూ అవమానించాయని ఆరోపించారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్‌ను ఓడించేందుకు, ఎస్టీ సామాజికవర్గానికి చెందిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును ఓడించేందుకు ప్రయత్నించారని మోదీ ధ్వజమెత్తారు. దేశానికి కొత్త రాజ్యాంగం అవసరముందని కేసీఆర్ చెప్పడం అంబేడ్కర్‌ను అవమానించడం కాదా? అని ప్రశ్నించారు. తెలంగాణకు దళితుడిని తొలి ముఖ్యమంత్రిని చేస్తామన్న కేసీఆర్ హామీని నిలబెట్టుకోలేదని దుయ్యబట్టారు. దళితబంధు పథకంతో దళితులను మోసం చేశారని, వారి కళ్లలో దుమ్ము కొట్టేందుకే ఈ పథకం తెచ్చారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కూడా దళితుల పట్ల వివక్ష అలాగే కొనసాగుతోందని విమర్శించారు. ఇటీవలే రాష్ట్రంలోని ఓ ఆలయంలో ఉన్నత వర్గానికి చెందిన కాంగ్రెస్ నేతలను పైన కూర్చోబెట్టి.. దళితుడైన ఉప ముఖ్యమంత్రిని కింద కూర్చోబెట్టి అవమానించారని మండిపడ్డారు. బీఆర్ఎసపై ప్రజల్లో తీవ్రమైన ఆగ్రహం ఉందని, అందుకే గత ఎన్నికల్లో వారికి ఈ దుస్థితి పట్టిందని అన్నారు. ప్రజల అభిమానం చూస్తుంటే రాష్ట్రంలో బీజేపీకి రెండంకెల సంఖ్యలో ఎంపీ స్థానాలు, కేంద్రంలో మూడోసారి మోదీ సర్కార్ రావడం ఖాయం అనిపిస్తోందన్నారు. బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ కుటుంబం తెలంగాణను సర్వనాశనం చేసిందే కాకుండా బీరు, బ్రాండీ వ్యాపారంతో పక్క రాష్ట్రాల్లో కూడా అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. గ్యారెంటీల పేరుతో గారడీ చేసిన కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలను వంచించిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహబూబ్‌నగర్ అభ్యర్థి డీకే అరుణ, ఎంపీ పోతుగంటి రాములు, నాగర్‌కర్నూల్, నల్లగొండ బీజేపీ అభ్యర్థులు భరత్‌ప్రసాద్, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా, ఈ సభ ఊహించిన దాని కంటే ఎక్కువగా విజయవంతమైంది. నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, నల్లగొండ లోక్‌సభ స్థానాలకు సంబంధించి ఈ సభ నిర్వహించారు. హాజరైన వారిలో 20 నుంచి 30 ఏళ్ల వయసున్న యువకులు అధికంగా ఉండటం, మోదీ ప్రసంగం పట్ల వారు స్పందించిన తీరుతో ప్రధాని సంతోషం వ్యక్తం చేశారు.

## బీఎస్పీకి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజీనామా.. బీఆర్ఎస్ లోకి ప్రవీణ్

తెలంగాణ రాజకీ యాల్లో మరో కీలక సన్నివేశం చోటుచేసు కుంది. బీఎస్పీకి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజీనామా చేశారు. బీఆర్ఎస్ లో ఆయన చేరబోతు న్నారు. కేసీఆర్ తో ప్రవీణ్ ఈరోజు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ, పరిస్థితులకు అనుగుణంగా

కొత్త దారిని వెతుక్కోవాల్సి వచ్చిందని తెలిపారు. లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ తో బీఎస్పీ పొత్తు పెట్టుకున్న సంగతి తెలిసిందే. ఇది జరిగి రోజు కూడా గడవకుండానే ఆయన బీఎస్పీకి రాజీనామా చేయడం గమనార్హం. లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున నాగర్ కర్నూల్ నుంచి ప్రవీణ్ పోటీ చేయనున్నారు. బీఎస్పీని వీడాలనే నిర్ణయాన్ని ఎంతో బాధతో తీసుకున్నానని ప్రవీణ్ ఎక్స్ వేదికగా తెలిపారు. తెలంగాణలో తన నాయకత్వంలో తీసుకున్న నిర్ణయాల కారణంగా ఎంతో గొప్పదైన బీఎస్పీ ఇబ్బంది పడకూడదనేది తన భావన అని చెప్పారు. పొత్తులో భాగంగా ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా ముందుకు సాగాల్సిందేనని... కష్టసుఖాలను పంచుకోవాల్సిందేనని చెప్పారు. తాను నమ్మిన నిజమైన ధర్మం ఇదేనని అన్నారు. నిన్న బీఎస్పీ – బీఆర్ఎస్ పొత్తు వార్త బయటకు వచ్చిన వెంటనే ఈ చారిత్రాత్మక పొత్తును భగ్నం చేయాలని బీజేపీ విశ్వప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. కవిత అరెస్ట్ కూడా ఇందులో భాగమేనని చెప్పారు. బీజేపీ కుట్రలకు భయపడి తాను నమ్ముకున్న విలువలకు తిలోదకాలను ఇవ్వలేనని... తన ఈ ప్రస్థానాన్ని ఎవరూ ఆపలేరని అన్నారు.

తనపై నమ్మకం ఉంచి అవకాశం ఇచ్చిన పార్టీ అధ్యక్షురాలు మాయావతికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ప్రవీణ్ చెప్పారు. చివరి వరకు బహుజనవాదాన్ని తన గుండెల్లో పదిలంగా దాచుకుంటానని తెలిపారు. బహుజనుల అభివృద్ధి కోసం అలుపెరుగని కృషి చేస్తానని చెప్పారు.

# కవితకు వారం రోజుల ఈడీ కస్టడీ

ఢిల్లీ మద్యం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కీలక వ్యక్తి అని రిమాండ్ రిపోర్టులో ఈడీ పేర్కొంది. సౌత్ లాబీ పేరుతో లిక్కర్ కేసులో ఆమె కీలకంగా వ్యవహరించారని అందులో పేర్కొంది. ఆమ్ ఆద్మీ పార్టీకి రూ.100 కోట్లు ఇవ్వడంలో కవితనే కీలక సూత్రధారి అని తెలిపింది. కవితకు బినామీగా రామచంద్రపిళ్లై వ్యవహరించినట్లు పేర్కొంది. కవిత తన వ్యవహారం అంతా రామచంద్రపిళ్లై ద్వారా నడిపినట్లు అందులో వెల్లడించింది. ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి ద్వారా కవిత ఢిల్లీకి రూ.30 కోట్లు తరలించారని పేర్కొంది. రూ.30 కోట్లను అభిషేక్ బోయినపల్లి ఢిల్లీకి తీసుకువెళ్లినట్లు పేర్కొంది.(ఢిల్లీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు పేర్కొంది. అరుణ్ పిళ్ళైని డమ్మీగా పెట్టి ఇండోస్పిరిట్ కంపెనీలో కవిత వాటాలను పొందినట్లు రిమాండ్ రిపోర్టులో పేర్కొంది. ఇతరులతో కలిసి ఆమ్ ఆద్మీ పార్టీ నేతలకు రూ.100 కోట్ల లంచం ఇచ్చినట్లు తెలిపింది. కవిత తన మొబైల్ ఫోన్లోని ఆధారాలను తొలగించినట్లు అందులో పేర్కొంది. సౌత్ గ్రూప్‌లోని శరత్ చంద్రారెడ్డి, మాగుంట శ్రీనివాస్ రెడ్డి, మాగుంట రాఘవలతో కలిసి ఆమ్ ఆద్మీ పార్టీ నేతలతో కవిత కుట్రలు పన్నినట్లు అందులో పేర్కొంది.

## ప్రభుత్వాన్ని పడగొట్టాలని ఆలోచన చేస్తే మీ పక్కన మీ బట్టలు కూడా ఉండవ్

తన ప్రభుత్వాన్ని పడగొట్టాలని ఎవరైనా ఆలోచన చేస్తే... వారు నిద్రలేచే లోగా వారి పక్కన ఎవరూ ఉండరు... లేచి చూస్తే మీరు తొడుక్కునే బట్టలు కూడా ఉండవని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ప్రజాపాలనకు రేపటితో వంద రోజులు పూర్తికానున్న నేపథ్యంలో మంత్రులతో కలిసి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ఒకవేళ ప్రభుత్వాన్ని పడగొట్టాలనే పోటీని వారు పెట్టారనుకుంటే... దేనికైనా నేను సిద్ధం... కానీ మొదట వారు ఏం కావాలో కోరుకోవాలి. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి చిత్తశుద్ధితో నేను పరిపాలన సాగిస్తున్నాను. నన్ను నా పని చేయనిస్తే ప్రతిపక్షాలుగా మీ పని మీరు చేసుకోవచ్చు. నాకేదో కాళ్లలో కట్టె పెట్టాలి... ఈ ప్రభుత్వాన్ని పడగొట్టాలనుకుంటే... స్పష్టంగా చెబుతున్నాను... పడగొట్టాలనే ఆలోచన మీరు చేస్తే మీరు నిద్రలేచే లోగా మీ పక్కన ఎవరూ ఉండరు. లేచి చూస్తే మీరు తొడుక్కునే బట్టలు కూడా ఉండవు. ఎమ్మెల్యేల సంగతి చాలా దూరం. ఒకవేళ వారు కోరుకుంటే నాకు ఏమీ అభ్యంతరం లేదు. మీరు తారీఖు చెప్పండి... పడగొట్టేది ఏమిటో చెప్పండి... అప్పుడు పరిణామాలు ఏమిటో నేను చెబుతాను. కానీ ఇలాంటి వ్యవహారం చేస్తే మాత్రం (ప్రభుత్వాన్ని పడగొట్టే ఆలోచన) దానికి తగిన ప్రణాళిక మా వద్ద సిద్ధంగా ఉంది. ఈ మంచి ప్రభుత్వం పడిపోతుందని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మా ప్రభుత్వం పది సంవత్సరాలు ఉంటుంది. 1994 నుంచి 2004 వరకు టీడీపీ, 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్, 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ అధికారంలో ఉన్నాయి. 2023 నుంచి 2033 వరకు మేం అధికారంలో ఉంటామ'ని రేవంత్ రెడ్డివ్యాఖ్యానించారు. టీఎస్ అనేది టీఆర్ఎస్‌కు నకలు వంటిదని... ప్రస్తుతం దానిని టీజీగా మార్చామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సాధించాక ఒక్క తెలంగాణ ప్రాజెక్టు పూర్తి కాలేదని విమర్శించారు. మా మంత్రులు రోజుకు 18 గంటలు పని చేస్తున్నారని ప్రశంసించారు. కష్టపడి పని చేస్తోన్న మంత్రులను అభినందిస్తున్నానన్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేలు కూడా చాలా బాధ్యతతో వ్యవహరిస్తున్నారన్నారు.

## చందాయి పేట తాజా మాజీ సర్పంచ్ కు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



సి కే న్యూస్ చేగుంట ప్రతినిధి (కొండి శ్రీనివాస్) మార్చ్ 16 : చందాయిపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు ఇంటికి ముఖ్యఅతిథిగా దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి వెళ్లి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు మరియు మండల పార్టీ అధ్యక్షుడు నవీన్ కుమార్. %శ% మార్కెట్ కమిటీ చైర్మన్ రజనకుప్రవీణ్ కుమార్,జిల్లా నాయకులుఅమరేందర్ రెడ్డి, రాంపూర్ తాజా మాజీ సర్పంచ్ భాస్కర్, సీనియర్ నాయకులు విజయపాల్ రెడ్డి,యువ నాయకులు శ్రీకాంత్. వడియారం. సాయికుమార్ గౌడ్. మధుసూదన్ యాదవ్. సుధీర్ తదితరులు పాల్గొన్నారు,

## వైద్యం వికటించి బాలుడి మృతి

● హాస్పిటల్ ముందు కుటుంబ సభ్యుల రోదనలు








సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 16:వైద్యం వికటించి బాలుడు మృతి చెందిన సంఘటన శనివారం హుజూర్ నగర్ లో జరిగింది వివరాలకు వెళితే సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన లొడంగి శిరీష సాయి కృష్ణల కుమారుడు లొడంగి సిద్ధార్థ (5)కు శుక్రవారం సాయంత్రం వాంతులు విరేచనాలు అవుతుండగా బాలుడ్ని హుజూర్ నగర్ పట్టణంలోని ఇందిరా పిల్లల హాస్పిటల్ కి తీసుకొని రాగా బాలునికి చికిత్స చేశారని,వైద్యం వికటించి బాలుడు ఇవాళ ఉదయం చనిపోయాడని తల్లిదండ్రులు తెలిపారు. హుజూర్ నగర్ హాస్పిటల్ ముందు కుటుంబ సభ్యులు రోదనలతో మిన్నంటాయి.

## చెక్ డాం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా" తెల్లం వెంకట్రావు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 16,దుమ్ముగూడెం మండలం, గుర్రాల బైలు, లచ్చి గూడెం గ్రామం లో చెక్ డాం లు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. ఈ కార్యక్రమానికి ఈ ఈ రాం ప్రసాద్, డి ఈ ఈ మధుసూదనరావు, ఏ ఈ ఈ రాజ్ సుహస్, దుమ్ముగూడెం ఎంపీపీ రేసు లక్ష్మి , మండల అధ్యక్షులు అన్నం సత్య నారాయణ మూర్తి, కార్యదర్శి కణితి రాముడు, మాజీ సర్పంచ్ ఇర్ప చంటి, మండల సంయుక్త కార్యదర్శి ఆదినారాయణ, కెల్లా శేఖర్, సోషల్ మీడియా దామర్ల శ్రీనివాసరావు, భద్రాచలం మండల ఉపాధ్యక్షులు రత్నం రమాకాంత్, చింతాడి చిట్టిబాబు, ఎండి నవాబ్, నర్రా రాము, జాయింట్ సెక్రటరీ బొంబోతుల రాజీవ్, సీనియర్ నాయకులు పెద్దినేని శ్రీనివాస్,కార్మిక శాఖ అధ్యక్షులు చుక్క సుధాకర్, మాజీ గ్రాంథలయ చెర్మన్ మామిడి పుల్లారావు , యూత్ అధ్యక్షులు గాడి విజయ్, కార్యదర్శి ఆకుల వెంకట్, ఉపాధ్యక్షులు పుల్లగిరి నాగేంద్ర,ట్రెజరరీ మాచినేని భాను, గాడి రాజేష్, ఆకుల రామకృష్ణ, హేమంత్,శేశి,చర్ల మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు...


## బి.జె.పి యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ములిశెట్టి నిఖిల్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 16,భారతీయ జనతా పార్టీ యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ములిశెట్టి నిఖిల్ కొత్తగూడెం పార్టీ జిల్లా ఆఫీసు నందు భారతీయ జనతా పార్టీ యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు కే.వంశీ కుమార్ జిల్లా బిజెపి అధ్యక్షులు కె.వి రంగా కిరణ్ చేతుల మీదగా నియామక పత్రాన్ని అందుకోవడం జరిగింది వినతి పత్రం తీసుకున్న అనంతరం ములిశెట్టి నిఖిల్ మాట్లాడుతూ నాకు ఈ పదవి వచ్చుటకు సహకరించిన జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్ కి, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు కె.వంశీ కుమార్ కి, భద్రాచల మండల భారతీయ జనతా పార్టీ నాయకులందరికీ నా కృతజ్ఞతలు తెలియజేస్తున్న నేను గతంలో ఏబీవీపీలో కొంతకాలం వివిధ పదవులు చేసి తర్వాత యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా పనిచేయడం జరిగింది, గతంలో నా పనిని గుర్తించి నాకు యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇచ్చిన బిజెపి జిల్లా నాయకులకు భద్రాచలం నియోజకవర్గం నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాల కు ఆదర్శాలకు పునరాంకిత మై నిజాయితీ నిబంధన క్రమశిక్షణ చిత్తశుద్ధితో పార్టీ ను బలోపేతానికి ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా పనిచేస్తానని హామీ ఇస్తున్నాను, భద్రాచల నియోజకవర్గంలో యువ మోర్చా బలోపేతానికి పనిచేస్తాను తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది భారతీయ జనతా పార్టీ అని ప్రతి కార్యకర్త ప్రతినాయకుడు శ్రమ ఒడిసి పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాతో జిల్లా పార్టీ ఆఫీసులో పాల్గొన్న భద్రాచలం యువ మోర్చా నాయకులు అన్నం హరీష్ ,యువ మోర్చా సీనియర్ నాయకులు నడికోట సాయి కిషోర్, అన్నం సాయి లక్ష్మణ్, యువ మోర్చా మండల కమిటీ సభ్యులు, ముత్యాల నిఖిల్, ఓ సాయి, గిరీష్ ,తరుణ్, తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ రాష్ట్రస్థాయి కమ్యూనిటీ సేవా అవార్డు -2024 ను పొందిన కొడారి వెంకటేష్





● పద్మశ్రీ శాంతా సిన్హా మేడం చేతులమీదుగా ప్రధానం
● పిల్లల హక్కులు, మహిళా సాధికారత కృషికి గుర్తింపు

సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 16: ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా "సంకల్ప్ ఫౌండేషన్" ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా ప్రకటించిన రాష్ట్రస్థాయి ఎక్సలెన్స్ అవార్డు లలో "కమ్యూనిటీ సర్వీస్ అవార్డు-2024" కు భువనగిరి కి చెందిన సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ ఎంపికైనారు. శుక్రవారం హైదరాబాద్ లోని చందానగర్ లోని హోటల్ స్వాగత్ రెసిడెన్సీ లో జరిగిన ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పద్మశ్రీ శాంతా సిన్హా మేడం చేతులమీదుగా కొడారి వెంకటేష్ అవార్డు ను అందుకున్నారు. "సంకల్ప్ ఫౌండేషన్ " ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రస్థాయిలో వివిధ రంగాలలో సేవలందించిన,మరియు ప్రత్యేక ప్రతిభను కనబరిచిన వారికి ఈ అవార్డులను అందజేశారు. ముఖ్యంగా వ్యవసాయ,చేనేత,పారిశుద్ధ,పారిశ్రామిక, మహిళా హక్కుల,మహిళా సాధికారత,పిల్లల హక్కుల పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ, ఆధ్యాత్మిక ,తదితర అంశాలపై పనిచేసిన వారిని గుర్తించి అవార్డులు అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో గత దశాబ్ద కాలంగా,పిల్లల హక్కుల పరిరక్షణ కోసం , మహిళా సాధికారత కోసం కృషి చేసిన కొడారి వెంకటేష్ రాష్ట్రస్థాయి ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కొడారి వెంకటేష్ మాట్లాడుతూ పిల్లల హక్కుల కోసం, మహిళా సమానత్వం కోసం నిరంతరం కృషి చేస్తున్న మా మార్గదర్శి పద్మశ్రీ శాంతా సిన్హా మేడం చేతులమీదుగా అవార్డును అందుకోవడం చాలా గర్వంగా, మరియు ఆనందంగా ఉందన్నారు. సంకల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ రోజీ గంద్ర మేడం ఆధ్వర్యంలో లభించిన ఈ అవార్డుతో సామాజిక భాద్యత మరింత పెరిగిందన్నారు. నాతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నల్గొండ జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ చింత కృష్ణ, యాదాద్రి భువనగిరి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు ఎర్ర శివరాజ్, సూర్యాపేట జిల్లా పీపుల్స్ ఫౌండేషన్ డైరెక్టర్ యాతాకుల సునీల్ లు ఎక్సలెంట్ అవార్డులకు ఎంపికైనారని ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయి ఎక్సలెన్స్ అవార్డు ఎంపికకు సహకరించిన వికారాబాద్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ ఇ. వెంకటేష్, సభ్యులు ధనసిరి ప్రకాష్ లకు కొడారి వెంకటేష్ ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

## 28 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన.



● పూజలు చేసిన మండల ప్రజా ప్రతినిధులు నాయకులు

సీ కే న్యూస్ ఎటపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 16,పురుషోత్తపట్నం గ్రామ పంచాయతీలో ఈరోజు ఉదయం బీటీ రోడ్డు నిర్మాణానికి పురుషోత్తపట్నం సెయింట్ ఆన్స్ స్కూల్ జంక్షన్ నుండి ఎర్రబోరు గ్రామం వరకు జడ్పీటీసీ నిధుల నుండి 28 లక్షల వ్యయంతో 1.5 కిలోమీటర్ల మేరకు బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో జడ్పిటిసి ఉబ్బా సుస్మిత పాల్గొన్నారు, అంతేకాకుండా ఈ కార్యక్రమంలో ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచులు, ఉప సర్పంచులు, పాల్గొన్నారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉప సర్పంచ్, తోట శశి కుమార్, అవులూరి సత్యనారాయణ, మాట్లాడుతూ,ఎమ్మెల్సీ అనంత బాబు, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి చొరవతో, జడ్పిటిసి గ్రాంట్ ఉబ్బా సుస్మిత నిధుల నుండి, మండల మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు ఎంతగానో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే ఈ బీటీ రోడ్డు ఆరు గ్రామాలకు ప్రధాన రహదారి కాబట్టి వారి చిరకాల కోరిక మేరకు ఆ రోడ్డు నిర్మాణం జరుగుతున్నందుకు ఆయా గ్రామాల ప్రజలు ఎంతగానో వర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉబ్బా సుస్మిత, ఎంపీపీ కాకా కామేశ్వరి, ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, సర్పంచులు, గుండి సీతాలక్ష్మి, బుద్ధ ఆదినారాయణ, ఉపసర్పంచులు, తోట శశి కుమార్, సారెడ్డి శ్రీనివాసరెడ్డి, సచివాలయ కన్వీనర్లు, ఎర్రగొల్ల నరసింహారావు,, కాకాని సురేష్, ముత్తి బోయిన రాము, మాజీ ఎంపీపీ ఉబ్బాసత్యం, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి, కురినాల వెంకట్, అడ్వకేట్ అవులూరి సత్యనారాయణ, రాసాల నరసయ్య, ఎలక్ట్రిషన్ రాము, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## పెద్దమ్మగుడి అదనపు ఈ.ఓగా బాధ్యతలు స్వీకరించిన జి.సుదర్శన్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 16,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం- జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నకు కమీషనర్, దేవాదాయ శాఖ, హైద్రాబాద్ ఉత్తర్వుల ప్రకారం ప్రస్తుతం గ్రేడ్-1 కార్యనిర్వహణాధికారిగా విధులు నిర్వర్తిస్తున్న ఎన్. రజనీకుమారి సెలవులో ఉన్నందున నీలాకంఠేశ్వరస్వామి దేవస్థానం, మణుగూరు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రేడ్-2 కార్యనిర్వహణాధికారిణిగా విధులు నిర్వర్తించుచున్న జి. సుదర్శన్ , శనివారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా దేవాలయంలో పూజల జరిపిన పిదప అర్చకులు నూతన కార్యనిర్వహణాధికారి జి. సుదర్శన్ కి ఆశీర్వాచనం గావించినారు.

## పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం......





● యం ఈ ఓ దామోదర ప్రసాద్

ఖమ్మం / తల్లాడ, మార్చి 16 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అన్నారు గూడెం లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు కు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రి అందించడం అభినందనీయం అని మండల విద్యాశాఖాధికారి నెమ్మకంటి దామోదర ప్రసాద్ అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థుల కు ప్యాడ్స్, పెన్నులు, పెన్సిల్స్, స్కేల్స్ మొదలగు సామాగ్రిని ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య అందించారు. పరిశ పుల్లయ్య తన సతీమణి సీతా రత్నం పేరిట ట్రస్ట్ ఏర్పాటు చేసి జిల్లా లోని ప్రభుత్వ పాటశాల విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడం అభినందనీయం అని మండల విద్యాశాఖాధికారి అన్నారు. తన సతీమణి సీతా రత్నం పేరున చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి సామాజిక కార్యక్రమములు నిర్వహిస్తున్న విశ్రాంత ఉపాధ్యయులు పుల్లయ్య ఆదర్శనీయులు అని వక్తలు అభిప్రాయపడ్డారు. పరీక్ష సామగ్రి నీ అందించడంలో సహకరించిన పాటశాల ఉపాధ్యాయులు యం. స్వరాజ్య లక్ష్మి, మురళి కృష్ణ లను అభినందించారు.

ఈ కార్యక్రమంలో మాదినేని నరసింహ రావు, యం. యం రాజకుమారి, పులి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ప్రసాదంలో ఎలుకదూరే ప్రసక్తే లేదు...

అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి



సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 16 :యాదగిరిగుట్ట ఆలయం పులిహోర ప్రసాదంలో ఎలుక అంటూ వచ్చిన సోషల్ మీడియాలో వచ్చిన వార్త పై శనివారం దేవాదాయశాఖ విచారణ జరిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి మాట్లాడుతూ. ప్రసాదంలో నాణ్యత లోపించడానికి ఎలాంటి ఆస్కారం లేదన్నారు. ప్రసాద తయారీ కేంద్రంలోకి ఎలుకలు వచ్చేంత ఆస్కారం ఎట్టి పరిస్థితుల్లో లేదన్నారు. ప్రసాదం విక్రయించిన తర్వాత బయట ఏమైనా జరగొచ్చని అభిప్రాయపడ్డారు.

## మోటార్ వెహికల్ తనిఖీ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ .

ఎం వి ఐ అధికారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆగ్రహం.

సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్. సత్తుపల్లి పట్టణం లో మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని శనివారం నియోజకవర్గ ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ ఆకస్మిక తనిఖీ నిర్వహించినారు. ఎమ్మెల్యే మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఉదయం 10:30 గంటల నుండి తనిఖీ నిర్వహించిన సమయంలో ఉదయం 11:00 గంటల వరకు ఆఫీసులో ఒక్క ఉద్యోగి కూడా విధులకు హాజరు కాకపోవడం గమనార్హకం. మోటార్ వెహికల్ తనిఖీ కార్యాలయం వద్ద చాలామంది దరఖాస్తుదారులు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బంది నిర్లక్ష్య వైఖరిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అంతేకాకుండా దరఖాస్తుదారుల్లో గర్భవతిగా ఉన్న ఒక మహిళ గత 4 రోజులు నుండి మోటార్ వెహికల్ ఆఫీసుకు మండుటెండల లో ఆఫీసుకు వస్తున్న కూడా ఆమె పని చేయకుండా ఏమ్ వి ఐ మరియు సిబ్బంది నిర్లక్ష్య వైఖరి గురించి ఎమ్మెల్యే కి కంప్లైంట్ ఇవ్వటం జరిగింది.

ఎమ్మెల్యే సత్తుపల్లి ఎమ్ వి ఇ కార్యాలయం గురించి ఖమ్మం అర్ టి ఓ అధికారి తో వెంటనే మాట్లాడి తగిన చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బందులు జరగకుండా తగు చర్యలు తీసుకొని అని ఆర్ టి ఓ ఖమ్మం అధికారిని కోరినరు.

ఎమ్మెల్యే తనిఖీ చేసే సమయం లోనే చాలా మంది భాదితులు వచ్చి మోటార్ వెహికల్ కార్యాలయం వద్ద అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్ల వారి పడుతున్న ఇబ్బందుల్ని అనేకమంది వచ్చి చెప్పటం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు



విజయకుమార్ దయానంద్, జిల్లా బీసీ సంక్షేమ నాయకులు శ్రీనివాసరావు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన డాక్టర్ అబ్బూరి రవీంద్రబాబు



సి.కే. ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య ) .. విఐపి ఫ్రీజర్ బాక్స్ నిర్వాహకులు కీలారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారంఒంగోలు ట్రంకు రోడ్డు రిమ్స్ హాస్పటల్ దగ్గర చలివేంద్రాన్ని లక్ష్మీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ అబ్బూరి రవీంద్రబాబు ప్రారంభించారు ఈ సందర్భంగా డాక్టర్ అబ్బూరి రవీంద్రబాబు మాట్లాడుతూ ఎండాకాలం ప్రజలు ఇబ్బంది పడకుండా రిమ్స్ హాస్పిటల్ కి వచ్చే రోగులకు ప్రజలకు అనువుగా ఉండే విధంగా రిమ్స్ హాస్పటల్ దగ్గర చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం మానవత్వంతో కూడిన మంచి కార్యక్రమం అని నిర్వాహకులను అభినందించారు. ఈ చలివేంద్రం ప్రారంభ కార్యక్రమం లో ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు. శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి .రెడ్ క్రాస్ మహిళా విభాగం నాయకురాలు కోసూరి శ్రీదేవి. వడ్డెంపూడి సుజాత రావు. చిక్కాల కిరణ్ కుమార్ పాల్గొని మజ్జిగ మంచినీళ్లు ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ విజయ్ కుమార్ చలివేంద్రం ప్రారంభించి ఎండాకాలం ప్రజలు కు మజ్జిగ మంచినీళ్లు ఏర్పాటు చేసి ఎండకు ఇబ్బంది పడుతున్న ప్రజల దాహార్తిని తీరుస్తున్న మీకు అభినందనలు అని తెలిపారు. ఈసేవ కార్యక్రమంలో దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ .డాక్టర్ మొగిలి దేవా. నత్తల శ్రీనివాసరావు తో పాటు విజయ్ కుమార్ మిత్రులు పాల్గొన్నారు.

## కుర్చీకి పరిమితమై..

## ఆపన్న హస్తాల కోసం ఎదురుచూపులు..



సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 16:మాజీ సీఎం గజ్వేల్ నియోజకవర్గంలోని కోట మైసమ్మ వద్ద కిరాయికి నివసించే శ్రీరాముల నర్సింహులు ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తూ దీనస్థితిలో పరిమితమైన శ్రీరాముల నరసింహులు కుటుంబ కన్నీటి గాథ..

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీరాముల నర్సింహులు తన చిన్నతనం కుల వృత్తి క్షౌరశాల (మంగళి పని) మీద ఆధారపడి గజ్వేల్ పట్టణంలో బ్రతుకు దేరువు భారమై కుటుంబాన్ని పోషించలేక ఆర్థిక ఇబ్బందులు ఒకవైపు దిన దినము మోడ్రన్ కార్పొరేట్ కటింగ్ షాపు లు రావడంతో గల్లీలోనున్న చిన్న చిన్న డబ్బుల మంగళి షాపులు కస్టమర్లు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ ఏమి చేయాలో దిక్కు తోచని పరిస్థితిలో కిరాయి ఇంట్లో జీవనం కొనసాగించుకుంటు ఆరోగ్యం సహకరించక ప్రతిక్షణం మనోవేదనతో బాధపడుతున్న శ్రీరాముల నరసింహులు దీనగాథను వారి కుటుంబ పరిస్థితులను చూసి మనసున్న మహారాజులు ఒక్కసారి ఆలోచన చేయండి. వారికి మీ మనస్ఫూర్తిగా తోచిన విధంగా సహాయం సహకరించుమని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.

శ్రీరాముల రాజేష్ అనే యువకుడు మాట్లాడుతూ:

చదువుకు దూరమై తన కుటుంబానికి పెద్దదిక్కై గల్లీలోని చిన్న కోకను నడిపిస్తూ కుటుంబ భారాన్ని తన భుజాలపై వేసుకొని ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితిలో పెళ్లి చేసిన అక్క పుట్టిన ఇంటి పరిమితమై ఉంది.మనోవేదనకు గురవుతూ తన తండ్రి ఆరోగ్య పరిస్థితి నిలకడ లేనందున చిన్న మధ్య హాస్పిటల్ లో వైద్యం అంది అందాఖ ఫలితం శూన్యంతో కార్పొరేట్ వైద్యం చేయించుకోడనికి ఆర్థిక స్తోమత లేక ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యము కోసం వెళ్ళిన కొన్ని రోజులు అడ్మిట్ చేసుకుని తాత్కాలికమైన వైద్యం నిర్వహించి మీ ఇంటికి మీ నాన్నను తీసుకపోండి అని చెప్పిన వైద్యులు.నిరాశ నిస్పృహతో గజ్వేల్ పట్టణానికి తిరిగి వచ్చిన శ్రీరాముల రాజేష్ అనే యువకుని కన్నీటి గాథ ఒకవైపు చదువుకోవాలని తపన ఉన్న చదువుకోలేని పరిస్థితి కుటుంబ భారం భుజం వేసుకొని కుటుంబాన్ని పోషిస్తూ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న శ్రీరాం రాజేష్ అనే యువకుడు దీనగాథ.ఎందరో మహానుభావులు ఎంతో మందికి సహాయం చేసే మనసున్న మహారాజులు ఒక్కసారి మా కుటుంబ పరిస్థితి కోసం ఆలోచించి వైద్యానికి కావాల్సిన ఆర్థిక సహాయం అందించాలని చేతులు జోడించి నమస్కరించి కోరుచున్నాను..

## ఇంకేంటి సర్వేలో ఆశా కార్యకర్తలతో కలిసి ప్రజలకు అవగాహన



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ : ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలోని మంచి పరిసరాల విద్య అభివృద్ధి సంస్థ కాను గంటి శ్రీశైలం గారు మాట్లాడుతూ కుష్టు వ్యాధి అనేది మైకోబాక్టీరియం లెప్రే అని పిలువబడే నెమ్మదిగా పెరుగుతున్న బ్యాక్టీరియా వల్ల కలిగే ఇన్ఫెక్షన్ . ఇది నరాలు, చర్మం, కళ్ళు మరియు ముక్కు యొక్క లైనింగ్ (నాసికా శ్లేష్మం) ప్రభావితం చేయవచ్చు. ప్రారంభ రోగ నిర్ధారణ మరియు చికిత్సతో, వ్యాధిని నయం చేయవచ్చు. ఆయన అన్నారు ఇంటింటి సర్వేలో ఆశా కార్యకర్తలతో కలిసి అవగాహన ప్రజలకు కల్పించారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# గ్రంథాలయ సభ్యత్వ నమోదు



సి కె న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి( పెంచలయ్య ) తేదీ 16:గ్రంథాల సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం నిర్వహించారు ఈ కార్యక్రమం దోస్తీ చైర్మన్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు

ఈ కార్యక్రమంలో దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ . ఆధ్వర్యంలో వారి ఆర్థిక సహాయంతో ఒంగోలు నగరంలోని పివిఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఇరవై మంది విద్యార్థులకు గ్రంథాలయ సభ్యత్వం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాత మహబూబ్ మాట్లాడుతూ సభ్యత్వం తీసుకొనడం వలన వారికి నచ్చిన పుస్తకాలు ఇళ్ళకు తీసుకువెళ్లి చదువుకోవచ్చని, గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలు ఉన్నాయని, చదువు వల్ల మాత్రమే సమాజంలో మనిషికి విలువ వస్తుందని, స్కూల్ అయిపోయిన తర్వాత సాయంత్రం వేళల్లో ఒక గంట, ఆదివారాలు మరియు ఖాళీ సమయాలలో గ్రంథాలయంనకు వచ్చి పుస్తకాలు చదువుకోవాలని తద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని తెలియజేశారు.ఇరవై మంది విద్యార్థినీలకు గ్రంథాలయ సభ్యత్వ రుసుము మరియు వారికి పెన్నులు, పండ్లు. బిస్కెట్లు ఉచితంగా ఇచ్చి ప్రోత్సహించిన దాత మహబూబ్ కు పత్రికాముఖంగా జిల్లా కేంద్ర గ్రంథాలయం తరపున జిల్లా సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి. ఉప గ్రంథపాలకురాలు శ్రీమతి బొమ్మల కోటేశ్వరి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు. నున్న ఆంజనేయులు. విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పి.పేరయ్య, నత్తల శ్రీనివాసులు. డాక్టర్ మొగిలి దేవా గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అమర జీవి కామ్రేడ్ కే.ఎల్ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలి.

సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 16,తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ఉమ్మడి ఖమ్మం జిల్లా మార్క్సిస్టు ఉద్యమ నిర్మాతల్లో ఒకరు అమరజీవి కామ్రేడ్ కే . ఎల్. నరసింహారావు 13వ వర్ధంతి సభ సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన కామ్రేడ్ చంద్రరావు భవన్ నందు జరిగింది. కామ్రేడ్ కే .ఎల్. చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో జమీందారులకు జాగీర్దారుల దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమాలు నిర్మించిన నేత కామ్రేడ్ కే.ఎల్. అని అన్నారు. మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి నీడారంబరంగా జీవించారని అన్నారు. ప్రధానంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మార్క్సిస్టు పార్టీ నిర్మాణంలో కీలకపాత్ర పోషించాలని అన్నారు. రైతాంగ సమస్యలపై ,పేద ప్రజల సమస్యలపై నిరంతర పోరాటం నిర్వహించిన పోరాటయోధుడు కామ్రేడ్ కె. ఎల్. అన్నారు. కామ్రేడ్ కే.ఎల్. నరసింహారావు స్ఫూర్తితో రానున్న కాలంలో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, వై వెంకట రామారావు, పి. సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు ఎన్ .నాగరాజు, మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై పెంచికల్ పాడు స్టేజీ వద్ద అండర్ పాస్ బ్రిడ్జినీ నిర్మించాలి.

- దయ్యాల నరసింహ సి పి ఎం మండల కార్యదర్శి



సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 16 :భువనగిరి మండలం పరిధిలో పెంచికల్ పాడు చౌరస్తా వద్ద ఐటిఐ కాలేజీ ఎదురుగా జాతీయ రహదారిపై అండర్ పాస్ బ్రిడ్జి ను ఏర్పాటు చేయాలని శనివారం రోజున సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం భువనగిరి మండల కార్యదర్శి దయ్యాల నరసింహ పాల్గొని మాట్లాడుతూ జాతీయ రహదారిపై పెంచికల్ పాడు మీదుగా భువనగిరి మండలం,వలిగొండ మండలం, ఆత్మకూరు మండలంలోని అనేక గ్రామాలకు ప్రజలు రవాణా చేస్తుంటారని ఇప్పటికే 45 మంది చనిపోయారని ,అనేక ప్రమాదాలు జరుగుతున్న , అనేక సార్లు %వ్రీ,మీూా% లకు వినతిపత్రాలు ఇచ్చిన ప్రభుత్వంలో స్పందన లేదని విమర్శించారు. ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వం స్పందించి అండర్ పాస్ బ్రిడ్జిని నిర్మించి ప్రజల ప్రాణాలను కాపాడాలని,రవాణా దూరాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు పెంచికలపాడు సర్పంచ్ ఎల్లయ్య సిపిఎం మాజీ మండల కమిటీ సభ్యులు ,వడ్డబోయిన వెంకటేష్ ,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు లావుడ్య రాజు, గ్రామస్తులు కృష్ణ ,పాశం శ్రవణ్ కుమార్, అందాలు మల్లేష్ ,నవీన్,మహేష్,అశోక్,లావణ్య తదితరులు పాల్గొన్నారు...

## పార్లమెంట్ సోషల్ మీడియా కో కన్వీనర్ గా గాడిపల్లి ఉదయ్ కుమార్



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్

ఆత్మకూరు(ఎం) : భువనగిరి పార్లమెంట్ సోషల్ మీడియా కో కన్వీనర్ గా గాడిపల్లి ఉదయ్ కుమార్ ను నియమిస్తూ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సుమిరన్ కొమ్మిరాజు గారి ఆదేశాల మేరకు భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ దండు శ్రీనివాస్ గారు నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఇచ్చిన బాధ్యతను అప్పగించినందుకు కేంద్ర మంత్రివర్యులు,రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి గారికి, పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గారికి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ గారికి,సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ సుమిరాన్ కొమ్మిరాజు గారికి ,పార్లమెంట్ కన్వీనర్ దండు శ్రీనివాస్ గారికి, జిల్లా నాయకులు తడిసిన మల్లారెడ్డి గారికి, సహకరించిన రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ,మండల నాయకులకు,కార్యకర్తలకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికేట్ ఫైల్స్ బహుకరించిన తాజా మాజీ సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య యాదవ్ గారు





సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :కూరెళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికెట్స్ భద్రపరుచుకునే ఫైల్స్ ని దాతలు అయిన తాజా మాజీ సర్పంచ్ బాషబోయిన.ఉప్పలయ్య యాదవ్ గారు మరియు తాజా మాజీ ఎస్ఎంసి చైర్మన్ ఎరుకల స్వామి గౌడ్ గారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతిలో మన కూరెళ్ళ పాఠశాలను ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాక్షించారు. అదే విధంగా మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన కూరెళ్ళ పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులకు రూ.25000, రూ.15000రూపాయలు బహుమతి గా ప్రకటించడం జరిగింది.కార్యక్రమం లో ఉపాధ్యాయులు కడారి సతీష్, యస్.అనిత, యస్.బాబు, ఏ. వెంకటేశ్వర్లు, జి.వెంకన్న, డి.సునీత, జి. సైదులు, నాతి మల్లేశం, శ్రీకాంత్, ఫకీర్, జకీర్ పాల్గొన్నారు. సర్టిఫికేట్ ఫైల్స్ దాతలు అయిన ఉప్పలయ్య యాదవ్ మరియు స్వామిగౌడ్ గార్లకు హెచ్. ఎం. మరియు ఉపాధ్యాయ బృందం ధన్యవాదాలు తెలిపారు.

# గ్రంథాలయ సభ్యత్వ నమోదు



సి కె న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి( పెంచలయ్య )
గ్రంథాల సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం నిర్వహించారు ఈ కార్యక్రమం దోస్తీ చైర్మన్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు
ఈ కార్యక్రమంలో దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ . ఆధ్వర్యంలో వారి ఆర్థిక సహాయంతో ఒంగోలు నగరంలోని పివిఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఇరవై మంది విద్యార్థులకు గ్రంథాలయ సభ్యత్వం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాత మహబూబ్ మాట్లాడుతూ సభ్యత్వం తీసుకొనడం వలన వారికి నచ్చిన పుస్తకాలు ఇళ్ళకు తీసుకువెళ్లి చదువుకోవచ్చని, గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలు ఉన్నాయని, చదువు వల్ల మాత్రమే సమాజంలో మనిషికి విలువ వస్తుందని, స్కూల్ అయిపోయిన తర్వాత సాయంత్రం వేళల్లో ఒక గంట, ఆదివారాలు మరియు ఖాళీ సమయాలలో గ్రంథాలయంనకు వచ్చి పుస్తకాలు చదువుకోవాలని తద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని తెలియజేశారు.ఇరవై మంది విద్యార్థినీలకు గ్రంథాలయ సభ్యత్వ రుసుము మరియు వారికి పెన్నులు, పండ్లు. బిస్కెట్లు ఉచితంగా ఇచ్చి ప్రోత్సహించిన దాత మహబూబ్ కు పత్రికాముఖంగా జిల్లా కేంద్ర గ్రంథాలయం తరపున జిల్లా సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి. ఉప గ్రంథపాలకురాలు శ్రీమతి బొమ్మల కోటేశ్వరి ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు. నున్న ఆంజనేయులు. విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పి.పేరయ్య, నత్తల శ్రీనివాసులు. డాక్టర్ మొగిలి దేవా గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్ట్ ని ఖండించిన పల్లెర్ల తాజా మాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి,మనోరంజన్ రెడ్డి




సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి పిర్జాదిగూడ మున్సిపల్ బిఆరెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి మాట్లాడుతూ

ఎమ్మెల్సీ కవితని అక్రమంగా అరెస్టు చేయడం ఎలక్షన్లో లబ్ధి పొందడానికి చేసిన ఎత్తుగడగా భావిస్తున్నాము.ఈ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాము. ఈ కేసు దాదాపుగా సంవత్సరం నుండి ఎన్నోసార్లు నోటీసులు ఇచ్చారు నోటీసులకు కూడా కొన్నిసార్లు అటెండ్ అయింది ఆ తర్వాత కూడా వీలుగాని పరిస్థితిలో నోటీసు ఇచ్చి కరెక్ట్ గా ఎలక్షన్ల నోటిఫికేషన్ ఇచ్చే రోజునే ఢిల్లీ నుంచి ఎమ్మెల్సీ కవితకు కూడా ఫ్లైట్ టికెట్ తీసుకొని రావడం జరిగింది. ఇది ముమ్మాటికి బిజెపి కాంగ్రెస్ ఇద్దరూ కలిసి బి ఆర్ఎస్ ను బలహీనపరిచి ఎలక్షన్లలో దెబ్బతీయడమే లక్ష్యంగా పావులు కలుపుతూ ఇన్ని రోజులు అరెస్ట్ చేయబోమని సుప్రీంకోర్టులో కూడా ఈడి చెప్పి ఈ రోజున అరెస్టు చేయడం ప్రజలందరికీ అర్థమవుతూనే ఉంది. దీని యొక్క ప్రతిఫలం, ప్రజల స్పందన ఎలక్షన్లలో తెలంగాణ ప్రజలందరూ బిఆర్ఎస్ పార్టీ కి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## ప్రీమియం లీగ్ టోర్నమెంట్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) మార్చి16:చౌటుప్పల పట్టణ కేంద్రంలోని తంగడిపల్లి డా.ముస్కు మధుసూదన్ రెడ్డి స్టేడియంలో ప్రీమియం లీగ్ (సిపిఎల్) టోర్నమెంట్ ను మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ప్రారంభించారు.ఆయనతో పాటు టోర్నమెంట్ స్పాన్సర్స్ జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,ఎంపిపి తాడూరి వెంకట్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పబ్బు రాజు గౌడ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయ దేవేందర్ ,ఉబ్బు వెంకటయ్య,కేతరాజు అచ్చయ్య బొబ్బిల్ల మురళి, కామిశెట్టి భాస్కర్, కాసార్ల శ్రీనివాస్ రెడ్డి,సంధగళ్ళ సతీష్ గౌడ్, పోలోజు శ్రీధర్ బాబు,రావుల స్వామి,మొగుదల రమేష్ గౌడ్,పందుల రాజేశ్,ఇప్ప వెంకటేష్ చామకూర యాదయ్య, బత్తుల లింగస్వామి, సురిగి శ్రీనివాస్ గౌడ్, చింతల సాయిలు, ఆలే చిరంజీవి, తొర్పునూరి నరసింహ గౌడ్ , జ్ఞానేశ్వర్ ,కందగట్ల చరణ్, తూర్పుంటి రవి, ఆవుల యేసు, తొర్పునూరి రవి గౌడ్, వాలికి దిలీప్,ఎజాస్, ఆర్గనైజేరు సుర్వి మహేష్ గౌడ్,కేతరాజు మహేష్ ,కేతరాజు శ్రీకాంత్,అబ్దుల్ సమద్,ఫ్రాంచిసెరెస్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత అరెస్టు ను ఖండిస్తూ బిఆర్ఎస్ శ్రేణుల నిరసన.



సికె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.ప్రత్యర్థులను ప్రజాక్షేత్రంలో ఎదుర్కొనలేని పిరికితనం తప్పుడు కేసుల పంజా విసురుతున్నారంటు సత్తుపల్లిలో సంద్ర వెంకట వీరయ్య ఆదేశానుసారం బిఆర్ఎస్ శ్రేణులు భారీ నిరసన చేపట్టారు. సత్తుపల్లిలోని బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సమక్షంలో ఎన్నికల ముందర ఈడీని ఉసిగొల్పిన బిజెపి ప్రభుత్వం మోడీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ నిరసనలు చేశారు. బీజేపీ ప్రభుత్వం బీఆర్ఎస్, కేసీఆర్ ని లక్ష్యంగా చేసుకొని రాజకీయంగా ఇరుకున పెట్టాలనే ఉద్దేశంతో కవితను అరెస్ట్ చేశారని విమర్శించారు.

## లోక్ అదాలత్ కక్షిదారులకు వరం

- కేసులు రాజీ కుదుర్చడంలో జిల్లాలోనే మొదటి స్థానంలో చౌటుప్పల్ కోర్టు
- జడ్జి వైష్ణవి మహంతి




సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) మార్చి16:ఆవేశంలో చేసిన తప్పులకు ఏళ్ళకొద్దీ కోర్టులో చుట్టూ తిరుగుతూ.. తమ సమయాన్ని వృథా చేసుకుంటున్న కక్షిదారుల పాలిట లోక్ అదాలత్ వరం లాంటిదని జడ్జి వైష్ణవి మహంతి అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డులోని కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. లోక్ అదాలత్ ద్వారా చౌటుప్పల్ కోర్టులో 1621కేసులను కక్షిదారులు రాజీ కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా జడ్జి వైష్ణవి మహంతి మాట్లాడుతూ గతాన్ని గురించి ఆలోచించకుండా.. భవిష్యత్తు గురించి ఆలోచించాలని.. మిగిలిన జీవితాన్ని సంతోషంగా గడపాలని కక్షిదారులకు సూచించారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వాకిటి నరసింహ రెడ్డి మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలోనే లోక్ అదాలత్ ద్వారా అత్యధిక కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించిన ఘనత చౌటుప్పల్ కోర్టుకు దక్కిందన్నారు. చౌటుప్పల్ కోర్టు లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కరించడంలో యాదాద్రి భువనగిరి జిల్లాలోని మొట్టమొదటి స్థానంలో నిలవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు తాడూరి పరమేష్, సంయుక్త కార్యదర్శి జెల్ల రమేష్, ఊడుగు శ్రీనివాస్ గౌడ్, ఎస్ ఆర్ బిక్షపతి, గంగాదేవి రవీందర్, నర్రి స్వామి, బడుగు శ్రీకాంత్, ఏపీపీ మహమ్మద్ ఖాజా మొయినుద్దీన్, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కారు బైక్ ఢీకొని వ్యక్తి మృతి



సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 16: సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం మర్రికుంట దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది కారు బైక్ ఢీకొని వ్యక్తి మృతి చెందాడు.వివరాలకు వెళితే మృతుడు మఠంపల్లి మండలం బిల్యా నాయక్ తండ నవీన్ గా గుర్తింపు గరిడేపల్లి నుండి సూర్యాపేట వెళ్తుండగా ఘటన జరిగిందని ప్రత్యక్ష సాక్షుల సమాచారం ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలి..





- జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టరు హనుమంతు కే.జెండగే

సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 16:ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే నోడల్ అధికారులను ఆదేశించారు.శనివారం నాడు సాయంత్రం 3.00 గంటలకు భారత ఎన్నికల సంఘం సార్వత్రిక ఎన్నికల షెడ్యూలు విడుదల చేసిన నేపథ్యంలో ఆయన వివిధ విభాగాల నోడల్ అధికారులతో సమావేశమైనారు.ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని, 24, 48,72 గంటలలో నిబంధనల మేరకు ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్, ప్రయివేటు స్థలాలలో పోస్టర్లు,బ్యానర్లు, ఫ్లెక్సీలు, అడ్వర్టయిజ్మెంట్స్, కటౌట్స్ తొలగించాలని ఆదేశించారు.1950 ద్వారా,కంట్రోల్ రూమ్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలని, అలాగే "సి" విజిల్ యాప్ ఫిర్యాదులను వంద నిమిషాలలో పరిష్కారం చేయాలని ఆదేశించారు.ఎం.సి.సి. టీములు క్షేత్రస్థాయిలో నిబంధనలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సమావేశంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోం, నోడల్ అధికారులు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## బోయినపల్లి స్పోర్ట్స్ కి ఓం గాయత్రి విద్యార్థులు ఎంపిక





ఖమ్మం /తల్లాడ మార్చి 16 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :ఏన్కూర్ మండలంలోని తిమ్మారావుపేట ఓంఆదిత్య గాయత్రి స్కూల్ విద్యార్థులు సెంట్రల్ సైనిక్ స్కూల్, గిరిజన స్పోర్ట్స్ స్కూల్స్ లలో ప్రతిభ చాటారని ప్రిన్సిపాల్ దాసరి రమేష్ తెలిపారు. మార్చి 5వ తేదీన ఉసిరికాయలపల్లిలో జరిగిన జోనల్ స్థాయి ఎంపికలలో ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ విద్యార్థులు ఇద్దరు బానోత్ దీపక్ మని, అజ్మీర సోనాక్షిలు ఈ నెల 19న హైదరాబాద్ లో జరగబోయే వాటర్ స్పోర్ట్స్ స్కూల్, బోయినపల్లి ఎంపిక అయ్యారని 5 గురు విద్యార్థులు సోనాక్షి, దీపక్ మని, మాలోత్ శశి, సహస్ర నందు సాత్విక్ లు, ఈ నెల 26 వ తేదీన కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు ఎంపిక అయ్యారని తెలిపారు. అదేవిధంగా కోరుకొండ సైనిక్ స్కూల్ లో ప్రవేశాల కై విజయవాడలో జరిగిన రాత పరీక్షలో 8 మంది విద్యార్థులు అర్హత సాధించి తదుపరి కౌన్సిలింగ్, మెడికల్ పరీక్షకు హాజరు అవుతారని తెలిపారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యార్థులను సన్మానించి తదుపరి జరగబోయే పరీక్షలలో మంచి మార్కులతో సీట్లు సాధించాలని ప్రిన్సిపాల్ దాసరి రమేష్, కరెస్పాండంట్ రామకృష్ణ విద్యార్థులకు తెలిపారు.



సీ కె న్యూస్ గూడూరు ప్రతినిధి దానం నరసింగరావు
ఎన్నికల కోడ్ అమలు లో భాగంగా....
మాజీ శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్ గారి ఆదేశాల మేరకు....
సైకో పాలనకు ఇక సెలవు అని...
పట్టణలోని గమళ్లపాలెం నందున్న %చీ=% గారి విగ్రహం ముందర బాణా సంచా కాల్చి సంబరాలు నిర్వహించిన నాయకులు మరియు యువత....
మాట్లాడుతూ...
వైసీపీ ఫ్యాన్ రెక్కలు ముక్కలవటం ఖాయం
ఈరోజు నుంచి రాక్షస పాలన నుండి ప్రజలకు విముక్తి లభించింది.
ఆంధ్రప్రదేశ్ ప్రజలు జగన్ ను
ఇంటికి పంపడానికి సిద్దంగా ఉన్నారు.
జగన్ రెడ్డి ఐదేళ్లే విధ్వంసక, విద్వేష పాలనతో రాష్ట్రాన్ని అన్ని విధాల నాశనంచేశారు.
ఎస్సీ, ఎస్టీకి చెందిన 28 పథకాలు, బీసీకి చెందిన 30 పథకాలు, మైనార్టీలకు
చెందిన 11 పథకాలను రద్దు చేసి వందలాదిమందిపై మారణహోమం
సృష్టించిన నీ పాలనకు ముగింపు పలికే సమయం ఈరోజుతో మొదలైంది.ఐదేళ్లలో మేనిఫెస్టోలో 30% హామీలను కూడా అమలు చేయకుండా అన్ని
వర్గాలవారిని వంచించిన నిన్ను శాశ్వతంగా రాజకీయ సమాధి చేస్తారు.జగన్ రెడ్డికి ఓటు వేయొద్దని రక్తం పంచుకొని పుట్టిన సొంత చెల్లెళ్లే చెబుతున్నారు.తాడేపల్లి ప్యాలెస్ నుంచే కాదు, ఈ రాష్ట్రం నుంచి కూడా ప్రజలు తరిమి కొట్టే
రోజులు దగ్గరలో ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పులి శ్రీనివాస రావు, జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, మధు రెడ్డి, మన్నెమాల సుబ్బయ్య,బాబు,జాఫర్ హుస్సేన్,యువత వేముల సునీల్, గుండాల సందీప్, పురిణి దయాకర్, అరుణ్ కుమార్,పార్వతయ్య,అరవిందు,రాష్ట్ర %uచీూఖీ% సభ్యులు అసనాపురం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



సీ కె న్యూస్ :ఈరోజు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు గౌరవనీయులు శ్రీ జగన్మోహన్ రెడ్డి 175 నియోజకవర్గాల్లో ఉన్నటువంటి అభ్యర్థుల జాబితాను ఈరోజు 1:00 సమయంలో ప్రకటించడం జరిగింది. ఎంతో శుభదినం మంచి పరిణామం దేవుని యొక్క ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని ద్వారా అభ్యర్థుల యొక్క జాబితాను ప్రకటించడం జరిగింది గూడూరు నియోజకవర్గం వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గౌరవనీయులు శ్రీ మేరిగ మురళీధర్ పేరును ప్రకటించడం సందర్భముగా వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు గూడూరు నడిబొడ్డు ఉన్నటువంటి గడియార స్తంభం వద్ద సంచాలు పేల్చడం జరిగింది ఇదే క్రమంలో మొట్టమొదటగా వారి యొక్క సంతోషాన్ని వ్యక్తపరుస్తూ స్టేట్ జనరల్ సెక్రెటరీ అయినటువంటి కొండూరు సునీల్ రెడ్డి బొమ్మిడి శ్రీనివాసులు బూదూరు గురవయ్య కాంద్ర నారాయణ రెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ కొట్టు గోవర్ధన్ అన్నం మురళి ముస్లిం మైనార్టీస్ సుభాన్ భాయ్ అజీజ్ భాయ్ మీడియాతో మాట్లాడి వారి యొక్క సంతోషాన్ని వ్యక్తి పరచడం జరిగింది అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొనేటటువంటి వైఎస్ఆర్ పార్టీ నాయకులు సొంతం రెడ్డి సురేష్ రెడ్డి స్టేట్స్ సేవాదళ్ సెక్రెటరీ పూర్ణచంద్ర రూపేష్ రెడ్డి అల్తాఫ్ చింతల శ్రీనివాసులు
ముస్లిం మైనారిటీస్ స్టేట్ విభాగ సెక్రెటరీ గఫూర్ కొట్టు అశోక్ కందలి సర్పంచ్ వెంకటేశ్వర్లు రుద్రరాజు శ్రీనివాసులు దయాకర్ నెల్లటూరు దయాకర్ మరియు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని బాణాసంచాలు పేలుస్తూ జై జగన్ జై జగన్ మరియు జగన్మోహన్ రెడ్డి గారి యొక్క నాయకత్వం వర్ధిల్లాలి అదే క్రమంలో మేరీ మురళి గారి యొక్క నాయకత్వం వర్ధిల్లాలని నాయకులు కార్యకర్తలు సందడి చేసినారు

## జెడ్పిటిసి నిధుల నుండి పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 16.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అభివృద్ధి పనులు జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి జడ్పిటిసి నిధులు అరుర్ గ్రామము నుండి చంద్రాయన గుట్టకు వెళ్లే కల్వర్టు కు 3,50,000కేటాయించినారు. వెలివేర్తి లో సిసి రోడ్డు కోసం 250000 జెడ్పిటిసి నిధుల నుండి కేటాయించి న్నారు. వేములకొండ దగ్గర కల్వర్టు కు నాలుగు లక్షల రూపాయలు.

జడ్పిటిసి నిధుల నుండి కేటాయించి ఈరోజు గ్రామ పెద్దలు సమక్షంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెల్వర్తి ఎంపీటీసీ ఎడవెల్లి యాదగిరి వేములకొండ ఎంపిటిసి సామ రామిరెడ్డి. మండల నాయకులు రసూలు పులిపాలుపుల రాములు. అరూరు గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు పరమేష్ నరసింహ . కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వలిగొండ మండల పరిధిలోని పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని శంకుస్థాపన చేసిన.

కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చు 16.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని గ్రామాలు సంఘం. గోకారం. జాలు కాలువ. నాగారం. వలిగొండ. పులిగిల్ల. వెల్వర్తి.మొగిలిపాక. గ్రామాలలో బోనగిరి ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి పర్యటిస్తూ అభివృద్ధి పనులను ప్రారంభించిన్నారు. ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ. భువనగిరి నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని. ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటానని మాట్లాడినారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజు జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి. వైస్ ఎంపీపీ ఉమా బాల నరసింహ మండల నాయకులు కనుకల కిష్టయ్య పాశం సత్తిరెడ్డి బద్ధం సంజీవరెడ్డి మామిడి సత్తిరెడ్డి. ఎంపీటీసీ బెలిదే నాగయ్య సేటు గుండు దానయ్య సహదేవు.తుమ్మల శ్రీను. వెల్వర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిగిల్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు మొగిలిపాక కాంగ్రెస్ పార్టీ నాయకులు జాలుకాలువ కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి నరేందర్ రెడ్డి కిసాన్ సెల్ మండల అధ్యక్షులు వలిగొండ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కిష్టన్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కళ్లెం రాములు. కళ్లెం వెంకటేశం. పహిల్వాన్ పురం కాంగ్రెస్ పార్టీ నాయకులు. పాల్గొన్నారు.

# సరికొండ అప్పలరాజును కలిసిన ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి



**ఖమ్మం / తల్లాడ మార్చి 16 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** కాంగ్రెస్ పార్టీ నాయకులు, తల్లాడ మట్టమ్మ హోటల్ నిర్వాహకులు సరికొండ అప్పలరాజును ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి శనివారం కలిశారు. తల్లాడలోని హోటల్లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పిడమర్తి రవి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎన్నికల కోడు అమలైనందువల్ల కలిసినట్లు తెలిపారు. గతంలో కూడా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన వెంటనే స్వర్గీయ సరికొండ వీరంరాజుని కలిశానని, ప్రస్తుత ఇప్పుడు మరలా ఆయన కుమారుడు అప్పలరాజును కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురు కొద్దిసేపు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు గోపాల్ ఉన్నారు.


# ఇసుక లారీల ముమ్మర తనిఖీలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,మార్చ్ 16,**దుమ్ముగూడెం మండలం తూరుబాక వద్ద గల ఇసుక ర్యాంపు నుంచి భారీగా ఇసుక లారీలు భద్రాచలం నుంచి హైదరాబాదుకు తరలి వెళ్తున్న నేపథ్యంలో పట్టణ ఎస్సై విజయలక్ష్మి ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారు. పరిమితిని మించిన హెవీ లోడ్, వే బిల్, డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ లు ఉన్నాయా లేవా అనే కోణంలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇంటర్ స్టేట్ రోడ్డు పర్మిట్ లేకుండా వెళుతున్న 15 లారీలను ఎట్టపాక వద్ద ఆపిన నేపథ్యంలో భద్రాచలంలో కూడా ఇసుక లారీల తనిఖీలు చేపట్టారు.

# బీజేపీ .బిఆర్ఎస్ .కవిత అరెస్ట్ ఓ నాటకం

**దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్**



**సీ కే న్యూస్ చేగుంట ప్రతినిధి కొండి శ్రీనివాస్ మార్చ్ 26 :**కవిత అరెస్ట్ ఓ నాటకమని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ విమర్శించారు. కవిత విషయంలో తండ్రిగా కేసీఆర్ ఇంకా రియాక్ట్ కాకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. కనీసం పార్టీ సభ్యురాలిగా కూడా కవితను చూడడం లేదన్నారు. ప్రధాని మోదీ సైతం దీనిపై స్పందించడం లేదన్నారు. కేసీఆర్, మోదీ మౌనం వెనక మతలబ్ ఏంటి? అని వెంకటస్వామి గౌడ్ ప్రశ్నించారు. పార్లమెంట్ ఎలక్షన్ లో లబ్ధి పొందాలని ఇద్దరూ కలిసి చీప్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. మోదీ, కేసీఆర్ డ్రామాలు ఆపాలన్నారు. దీనిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని రానున్న పార్లమెంటు ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి 17 పార్లమెంట్ స్థానాలతో పాటు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తారని తెలియజేశారు.

# సైనిక్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో అగ్నిపత్ రాత పరీక్షకు ఉచిత శిక్షణ

**సైనిక్ డిఫెన్స్ అకాడమీ నిర్వాకుడు నక్క నరేందర్ పిలుపు.**



**శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం : మార్చ్ 16 ( సి కె న్యూస్ )**దేశానికి సేవ చేయాలని భావిస్తున్నా యువతకు గొప్ప సువర్ణ అవకాశం కల్పించనున్న సైనిక్ డిఫెన్స్ అకాడమీ నిర్వాహకుడు నక్క నరేందర్. అగ్నిపథ్ రాత పరీక్షలకు యువతకు ఉచిత శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సీనియర్ నైపుణ్యం గల అధ్యాపకులతో ఉచిత శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్నామని, దాదాపు 50 మందికి ఉచితంగా రాత పరీక్షకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పదవ తరగతి పూర్తయిన విద్యార్థులు ఇంటర్ విద్యార్థులు అర్హులైన వారు ఈనెల 16 నుండి 20 తారీకు వరకు ఉదయం వేళలో 7 నుండి 12:3 0 వరకు ఈ నెంబర్లను 7569339339,9912470464 సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఆసక్తి గల యువకులు పదవ తరగతి మెమో, ఆధార్ కార్డు జిరాక్స్ను వెంట తీసుకొని రావాలని కోరారు. నిరుపేద యువకులు ఉచిత శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సైనిక్ డిఫెన్స్ అకాడమీ నిర్వాహకుడు నక్క నరేందర్ పిలుపునిచ్చారు.

# బాగా పనిచేసే కార్మికులకు స్వయంగా ఛైర్మన్ అభినందనలు.

- సింగరేణీయులకు స్ఫూర్తినిస్తున్న కొత్త ఒరవడి
- ఉత్పత్తి దినోత్సవంలో 20 గంటలకు పైగా పనిచేసి అత్యధిక ఉత్పాదక.
- దీనికి నాందిగా ఆర్జీ ఓపెన్ కాస్ట్ 1 కార్మికుల ను అభినందించిన ఛైర్మన్ అండ్ ఎండీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చి 16,**బాగా పనిచేసే కార్మికులకు సంస్థ ఉన్నతాధికారి స్వయంగా అభినందనలు తెలిపితే అంతకు మించిన ఆనందం ఆ ఉద్యోగులకు మరేది ఉండదు. ఇటువంటి చర్యలు ఉద్యోగులలో మరింత ఉత్సాహాన్ని, స్ఫూర్తి ని నింపుతాయి. తద్వారా ఉత్పత్తి కూడా ఘనంగా పెరుగుతుంది. ఈ వినూత్నమైన ఆలోచనకు రామగుండం 3 ఏరియాలోని ఆర్జీ ఓపెన్ కాస్ట్ 1లో శుక్రవారం శ్రీకారం చుట్టారు. ప్రొడక్షన్ డే అనే పేరుతో ఒక్క రోజులో అత్యధిక ఉత్పత్తి సాధించాలని నిర్ణయించుకుని నిర్దేశిత 10 వేల టన్నులకు గాను అదనంగా మరో ఎనిమిది వేల టన్నులను జోడించి మొత్తం 18,144 టన్నుల ఉత్పత్తి సాధించి గని చరిత్రలోనే అత్యధిక రికార్డును నెలకొల్పారు. ఈ లక్ష్య సాధనలో అధికారులు ఉద్యోగులు కార్మిక సంఘాల వారు జట్టుగా శ్రమించారు. షావెల్స్, డంపర్లు కూడా 20 గంటలకు పైగా పని చేశాయి. ఉత్పాదకత లో సరికొత్త రికార్డులు నెలకొల్పాయి. సంస్థ సీఎండీ శ్రీ ఎన్. బలరామ్ శనివారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆ గని అధికారులతో, కార్మికులతో స్వయంగా మాట్లాడారు. కష్టపడిన కార్మికులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ చర్య సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని గనులకు కొత్త స్ఫూర్తిని కలిగిస్తోంది. "మేము కూడా రోజుకి 20 గంటలు పైగా పనిచేస్తాం. అత్యధిక ఉత్పత్తి సాధిస్తాం. ఛైర్మన్ అభినందనలు అందుకుంటాం" అంటూ పలు గనుల్లో కార్మికులు అధికారులు ముందుకు వస్తున్నారు. ఈ మేరకు వివిధ గనుల్లో ప్రొడక్షన్ డే లను నిర్వహించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. గతంలో ఎంత పని చేసినా తమకు ఏరియా స్థాయిలోనే గుర్తింపు లభిస్తుండేదని, కానీ ఇప్పుడు కార్మికుల మనిషిగా, అందరికీ ఆత్మీయుడిగా ఉన్న ఛైర్మన్ శ్రీ బలరామ్ కార్మికులతో కలిసిపోయి సమస్యలు పరిష్కరిస్తున్నారని, అటువంటి మంచి ఛైర్మన్ నుండి అభినందనలు అందుకోవటం ఇంకెంతో ఆనందంగా ఉంటుందని కార్మికులు అంటున్నారు.

వార్షిక ఉత్పత్తి లక్ష్యాలకు సాధనకు ఇంకా 14 రోజుల సమయం మిగిలి ఉన్న నేపథ్యంలో ఈ కొత్త ఒరవడి వల్ల మంచి ఫలితాలు రానున్నాయని, 700 లక్షల టన్నుల వార్షిక ఉత్పత్తి లక్ష్యం సుసాధ్యం కానుంది.

# ఉత్తమ అంగన్వాడి టీచర్లకు ఉమెన్స్ డే సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ చేతుల మీదుగా అవార్డుల అందజేత



హర్షం వ్యక్తం చేసిన సిపిడిఓ నాగమణి

**శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం : మార్చి 16 ( సి కె న్యూస్ )**

ఉమెన్స్ డే దినోత్సవ శుభ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కొంగరకొలాన్ కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి అవార్డుల ప్రధానోత్సవంలో షాద్ నగర్ నియోజకవర్గ ఫరూక్ నగర్ మండలం పలు గ్రామాల నుండి ఉత్తమ అంగన్వాడీ టచర్లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అన్నారం గ్రామ సెక్టర్ అంగన్వాడి సూపర్వైజర్ సంధ్యారాణి , సాయిబాబా కాలనీ అంగన్వాడి టీచర్ పుంటికుర లక్ష్మీ ప్రసన్న , సహాయకురాలు లక్ష్మమ్మ గార్లకు జిల్లా స్థాయిలో ఎన్నికైన వారికి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ చేతుల మీదుగా సిడిపిఓ నాగమణి ఆధ్వర్యంలో అవార్డు ప్రధానోత్సవం అందజేయడం జరిగింది. దీనికిగాను సి పి డి ఓ అధికారిని శ్రీ నాగలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగమణి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డు స్వీకరించడం జరిగిందని తెలిపారు.

# పొట్టి రాములుకి ఘనంగా నివాళులు



**. సి కె న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి( పెంచలయ్య )** శనివారం ఒంగోలు సివియన్ రీడింగ్ రూమ్ దగ్గర పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా తెలుగుదేశం మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ఘనంగా నివాళులర్పించారు సందర్బంగా దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి ఆయన ఎనలేని సేవలు చేశారని అన్నారు పొట్టి శ్రీరాములుని ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో అద్దంకి టిడిపి అభ్యర్థి గొట్టిపాటి రవి కుమార్ జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎండాకాలం దృష్ట్యా గ్రామాల్లో యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలి.

**ఆర్ డబ్ల్యు ఏస్ అధికారులుతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ .**



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు , తల్లాడ మండలాల ఆర్ ఎస్ డబ్ల్యూ అధికారులతో గ్రామాల్లో త్రాగు నీటి సమస్యలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సహకారం తో సత్తుపల్లి నియోజకవర్గానికి ఏస్ డి ఫ్ నిధులు క్రింద 1 కోటి రూపాయలు మరియు డి ఏమ్ ఎఫ్ టి కింద 3.92 కోట్లు నిధులు మంజూరు చెయ్యగా అందుకు గాను ఇప్పటివరకు వేసిన బోర్లు, మోటార్లు మరియు పైప్ లైన్ లు వివరాలును ఆర్ డబ్ల్యూ ఎస్ డీ ఈ ఆధ్వర్యంలో అధికారులు ను అడిగి తెలుసుకున్నారు.ఎండాకాలం దృష్ట్యా గ్రామాల్లో యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలి అని అధికారులు కు తెలిపారు. గ్రామాల్లో కొన్ని చోట్ల బోర్లు పడని చోట ఎటువంటి ఇబ్బందులు జరక్కుండా వాటిని డమ్మీలు చెయ్యాలి అని సూచించారు ఇంకా సత్తుపల్లి నియోజకవర్గం లో త్రాగు నీటి సమస్యలు వున్న గ్రామాలు గుర్తించాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్ట దయానంద్ విజయ్ కుమార్ ,చల్లగుల నరసింహారావు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా గాంధీ చౌక్ వద్ద రాస్తారోకో





**సీ కే న్యూస్ చేగుంట ప్రతినిధి కొండి శ్రీనివాస్ మార్చ్ 16**
మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో %దీ=హా%పార్టీ ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా చేగుంట గాంధీ చౌరస్తా దగ్గర రాస్తారోకో నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో చేగుంట %దీ=హా% పార్టీ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి. జడ్పిటిసి ముధం. శ్రీనివాస్ చేగుంట పట్టణ అధ్యక్షులు ఎర్ర యాదగిరి. టెలికం బోర్డు నెంబర్ సోమ సత్యనారాయణ నాయకులు డిష్ రాజు,

అన్నం రవి, అంజిరెడ్డి, జీవన్ రెడ్డి, చిత్తారి, వడ్డేపల్లి నర్సింలు, మెదక్ జిల్లా వికలాంగుల సమితి అధ్యక్షులు మీర్ గ యాజ్ ఉద్దీన్, అనిల్ యాదవ్, శంకర్,వడియారం బూతు అధ్యక్షులు రియాజ్ ఉద్దీన్, సమీర్, గ్రామాల %దీ=హా% పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# చెన్నకేశవ స్వామి ఆలయ దారిలో కల్వర్టు ప్రారంభోత్సవం



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 16.**వలిగొండ మండలం అరూర్ గ్రామం లో జడ్పీటీసీ ప్రత్యేక నిధుల కేటాయించి చెన్నకేశవ స్వామి ఆలయ దారిలో గుండెంగుల వద్ద కాల్వర్ట్ కు 3.5 లక్షల వ్యయం తో జడ్పీటీసీ వాకిటి పద్మ అనంత రెడ్డి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో డీసీసీ వైస్ ప్రెసిడెంట్ వాకిటి అనంత రెడ్డి, అరూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు, గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర నర్సింహా,జిల్లా %ంఎ% సెల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సుంకిశాల పరమేష్, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోడితల కర్ణాకర్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు రేఖ మత్స్యగిరి , ప్రైమరీ స్కూల్ కమిటీ చైర్మెన్ ఆవుల అంజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు చిన నర్సింహా రెడ్డి, ఆవుల సత్యనారాయణ, కాసారబోయిన నర్సింహా,బత్తిని వెంకటేష్, ఆవుల సాయి మల్లు , పోలేపాక నర్సింహా,చిలకమర్రి ఉపేందర్ చారీ మరియు కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మొదలగు వారు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ లో పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 16, అశ్వరావుపేట నియోజకవర్గం అన్నపురెడ్డిపల్లి మండలం కట్టుగూడెం మస్జిద్ లో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన సిన ఇఫ్తార్ లో ముఖ్య అతిథిగా అశ్వరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు జారే ఆదినారాయణ , కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ పాల్గొన్నారు. అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ ఎంతో నిష్టగా ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదర సోదరీ మణులందరి అల్లాహ్ కరుణ ఉండాలని కోరుతూ అందరికీ పవిత్ర రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళ మైనార్టీల పక్షాన ఉంటుందని తెలియజేశారు. అనంతరం అన్నపురెడ్డిపల్లి మండల కమిటీ మరియు కమిటీ సభ్యులను నియమించి వారికి నియామక పత్రాలను శాసనసభ్యులు జారే ఆదినారాయణ గారు జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ వారికి అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అందరూ బాధ్యతగా పనిచేసి అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్, అన్నపురెడ్డిపల్లి మండల మైనార్టీ అధ్యక్షుడు ఎస్కే సుభాని , బూర్గంపాడు మండల మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ మీరా, మస్జిద్ కమిటీ సభ్యులు ముస్లిం మత పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టును నిరసిస్తూ మల్కాజ్గిరి లో ధర్నా



సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్
మల్కాజ్గిరి చౌరస్తాలో ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్ట్ కు నిరసనగా బి ఆర్ ఎస్ పార్టీ పిలుపు మేరకు మల్కాజ్గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి నియోజకవర్గం లోక్ సభ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మల్కాజ్గిరి నియోజకవర్గం పరిధిలోని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, మీనా ఉపేందర్ రెడ్డి, మేకల సునీత రాము యాదవ్, మురుగేష్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు జేఏసీ వెంకన్న, బద్దం పరుశురాం రెడ్డి, రావుల అంజయ్య, అమీన్ ఉద్దీన్, ఉపేందర్ రెడ్డి, రాము యాదవ్, జీ.కే.హనుమంత్ రావు, ఖలీల్, మధు సుదన్ రెడ్డి, చిన్నా యాదవ్, ఢిల్లీ పరమేష్, డోలి రమేష్, శోభన్, మల్లేష్ గౌడ్, శివ కుమార్, ఇబ్రహీం, మారుతీ ప్రసాద్, ఉపేందర్, సతీష్, బాల కృష్ణ, వాసు, అరుణ్, ఉద్యమకారులు, బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు , ప్రజా ప్రతినిధులు అనుబంధ సంఘాల నాయకులు, మహిళ నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు, కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లి రాంపూర్ కెనల్ కాలువను పరిశీలించిన దుబ్బాక ఎమ్మెల్యే

సీ కే న్యూస్ చేగుంట ప్రతినిధి కొండి శ్రీనివాస్ మార్చ్ 16: చేగుంట మండలం రాంపూర్ నుంచి గొల్లపల్లి వరకు మూడు కిలోమీటర్ల మేర కెనాల్ కాల్వను కాలువ వెంబడి కాలినడకన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి నడుచుకుంటూ వెళ్తూ కాలువలను పరిశీలించారు. పంటలు ఎండిపోవడంతో కాలువల ద్వారా పంటలకు అందించాలని రైతుల కోరడంతో,గొల్లపల్లి వద్ద నిలిచిపోయిన కాలువ పనులను సంబంధిత రైతుతో మాట్లాడారు. కాల్వ కోసం ఇచ్చిన భూమికి ప్రభుత్వం ద్వారా పరిహారాన్ని అందించే విధంగా కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే వెంట టిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి, జెడ్పిటి మూదాం శ్రీనివాస్, ఇబ్రహీంపూర్ సొసైటీ వైస్ చైర్మన్ తానూష, ఊరడి యాదగిరి యాదవ్ తదితరులున్నారు.





# నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యం ఎమ్మెల్యే మందుల సామేలు



25 కోట్ల వ్యయంతో రోడ్డు పనులకు శంకుస్థాపన

సికే న్యూస్ అడ్డగూడూరు ప్రతినిధి(రాజు)మార్చి16: యాదాద్రి భువనగిరి జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ శాలిగౌరారం మండలం గురజాల నుంచి అడ్డగూడూరు మండలం చౌళ్ళ రామారం వరకు 25 కోట్ల వ్యయంతో రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ఈ సందర్భంగా మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు, గత ప్రభుత్వంలో ఇక్కడి నుంచి అక్రమంగా ఇసుక లారీలను తరలించి రోడ్లన్నీ గుంతలమయంగా చేశారన్నారు,తుంగతుర్తి నియోజకవర్గంలో ఉన్న ప్రతి మండలం ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాదన్నారు,ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య యాదవ్,టి పి సి సి రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి, చౌల్లరామారం మాజీ సర్పంచ్ నిమ్మనగోటి జోజి సింగల్ విండో డైరెక్టర్ కొప్పుల నిరంజన్ రెడ్డి జిల్లా నాయకులు గూడెపు పాండు వళ్ళంబట్ల రవీందర్ ఆర్ అండ్ బి అధికారులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రంలోని అన్ని కులాల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- మున్నూరు కాపు సంఘం అభినందన సభలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి



సికె న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్
కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు జవహర్ నగర్ మున్సిపల్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో కాపు సంఘం అధ్యక్షులు వీర భాస్కర్ గారి అధ్యక్షతన ఈరోజు ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికిలి , కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపడం కోసం జవహర్ నగర్ లో సభ ఏర్పాటు చేసి మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి ని ముఖ్య అతిథిగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు, అందుకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నామని మున్నూరు కాపు సంఘం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా హారి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని కులాల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని, త్వరలో రాష్ట్రంలో కులగణన కూడా చేపట్టబోతున్నామని ,అన్ని కులాలలోని పేదవారిని ఆదుకోవడం కోసమే రాష్ట్రంలో సుమారు 17 కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తున్నామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పట్టుదలతో ఈ కార్పొరేషన్లను ఏర్పాటు చేసి ఆర్థికంగా వెనుకబడిన అన్ని కులాల వారిని అభివృద్ధి పథంలోకి తీసుకురావడం కోసం కృషి చేస్తున్నారని, వారికి మనందరం ఋణపడి ఉండాలని ,వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీని ఆదరించి, ఆశీర్వదిస్తే ఇంకా ఇలాంటి ఎన్నో మంచి పనులు చేయడానికి మనందరం సహకరించినట్లు అవుతుందని తెలిపారు

# మేడ్చల్ ప్రాంతానికి ఎనలేని సేవలు అందించిన గొప్ప వ్యక్తి ఎర్రవల్లి శ్రీనివాస్ రెడ్డి

శ్రీనివాస్ రెడ్డి విగ్రహావిష్కరణ లో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి



సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్,డబీల్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ కీ: శే: ఎర్రవల్లి శ్రీనివాస్ రెడ్డి గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఈరోజు గ్రామంలో వారి కుమారుడు విఘ్నేశ్వర్ రెడ్డి , గ్రామస్థులు శ్రీనివాస్ రెడ్డి గారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఈరోజు విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, టిపిసిసి మాజీ ఉపాధ్యక్షులు ఉద్దెమర్రి నర్సింహా రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇంఛార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి తోపాటు కలిసి హాజరై శ్రీనివాస్ రెడ్డి గారి విగ్రహాన్ని ఆవిష్కరించి వారికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం హరి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గం లో శ్రీనివాస్ రెడ్డి గారు సుపరిచితులని, వారు ఈ ప్రాంతంలో ఎనలేని సేవలు అందించారని, గ్రామ సర్పంచ్గా, సొసైటీ ఛైర్మన్గా, మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా, మార్కెట్ కమిటీ ఛైర్మన్గా సేవలు అందించారని, వారి విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టిన వారి కుమారుడిని, గ్రామస్తులను అభినందిస్తున్నాని, వారి బాటలో నడిచి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా బద్దినేని అనంతలక్ష్మి నియామకం



సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్: ఉప్పల్ నియోజకవర్గ, కాప్రా సర్కిల్ పరిధిలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా బద్దినేని అనంతలక్ష్మి గారిని నియమిస్తూ నియామక పత్రాలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్ల సురేందర్ రెడ్డి రాష్ట్ర కో-కన్వీనర్ భవన ఋషి ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షులు తాడూరి గగన్ కుమార్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారిశెట్టి కిరణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మన్నె హరీష్, యువజన కాంగ్రెస్ నాయకులు గంగపుత్ర నర్సింగ్, అరుణ్,జిల్లా ఎస్సి సెల్ కన్వీనర్ గండి సునీత, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చింతా విజయ, సరిత,అరుణ ,స్వప్న రెడ్డి, శంకరమ్మ, రేణుక, శారద తదితరులు పాల్గొన్నారు

# నూతన కోర్టు నిర్మాణానికి భూమి కేటాయింపు...

- మంత్రి ఉత్తమ్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం





సికె న్యూస్ ప్రతినిధి హుజూర్ నగర్:మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం
గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో న్యాయవాదులకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మాత్యులు శ్రీ కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్ నగర్ లో నిర్మించ తలపెట్టిన నూతన కోర్టు మరియు న్యాయమూర్తుల నివాస సముదాయాలకు రామస్వామి గట్టు వద్ద రెండు ఎకరంల 35 కుంటల స్థలమును కేటాయించడం దానిని జిల్లా ప్రధాన న్యాయమూర్తికి స్వాధీన పరుస్తూ తగిన ధ్రువ పత్రములు అందజేయించినందుకు కృతజ్ఞతగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక న్యాయస్థానం ముందు న్యాయవాదులు మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రామిరెడ్డి, పలువురు జూనియర్, సీనియర్ న్యాయవాదులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## దిశా మండల అధ్యక్షురాలు అనిత ని సన్మానించిన ఎమ్మెల్యే పాయం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 16,
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ నందు ఉప్పాడి అనిత , దిశా మణుగూరు మండల అధ్యక్షురాలిగా నియమితులైన సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు
ఈ కార్యక్రమంలో దిశా వైస్ ప్రెసిడెంట్ గుగులోత్ కవిత దిశా సెక్రెటరీ బోగినేని వరలక్ష్మి దిశా కమిటీ సభ్యులు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## నేడు రూరల్ మండలంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన



ఖమ్మం రూరల్ సీ కే న్యూస్ : కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఖమ్మం రూరల్ మండలంలో ఆదివారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా మండలంలోని సత్యనారాయణ పురం, రెడ్డి పల్లి, ఎం.వి. పాలెం, కాచిరాజు గూడెం, కస్నాతండా, తనగంపాడు, గూడూరుపాడు, పల్లేగూడెం పోలేపల్లి, తీర్థాల, మంగళ గూడెం, పోలిశెట్టి గూడెం, జాన్ బాద్ తండా , పడమటి తండా, దారేడు, కామంచికల్, రామన్న పేట, దానవాయిగూడెం తదితర గ్రామాల్లో పర్యటిస్తారని తెలిపారు. ఆయా గ్రామాల్లో పలు కుటుంబాలను పరామర్శించి ఓదారుస్తారని తెలిపారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై ప్రసాద్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## ఎన్నికల కోడ్ పక్కాగా అమలు చేయాలి:రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్



**సి కే న్యూస్,ఖమ్మం, మార్చి 16:** భారత ఎన్నికల సంఘం సాధారణ లోకసభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో వెంటనే ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుందని, దీనిని పక్కాగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, డిజిపి రవి గుప్తా, ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి లోకసభ కు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు . ఈ సమావేశానికి నూతన కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, ట్రైయినీ ఐపీఎస్ మౌనిక లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ సాధారణ లోకసభ ఎన్నికల 2024 కు షెడ్యూల్ విడుదల చేసిందని, దేశ వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని అన్నారు . దేశంలో 7 దశలలో పార్లమెంట్ సాధారణ ఎన్నికలు జరుగుతాయని, మన తెలంగాణలో పోలింగ్ నాలగవ దశలో మే 13 వ తారీఖు జరుగుతుందని, కౌంటింగ్ ప్రక్రియ జూన్ 4న ఉంటుందని అన్నారు. ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో తక్షణమే ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎన్నికల కోడ్) అమలులోకి వస్తుందని, 24 గంటల వ్యవధిలో ప్రతి ప్రభుత్వ భవనాలలో వివిధ రాజకీయ పార్టీలకు, నాయకులకు సంబంధించిన హోర్డింగులు, నాయకుల ఫోటోలు , వాల్ రైటింగ్స్ తొలగించాలని, 48 గంటల వ్యవధిలో పబ్లిక్ ప్రాపర్టీస్ వద్ద హోర్డింగులు, ఫ్లెక్సీలు ఫోటోలు తొలగించాలని, ప్రైవేట్ స్థలాల్లో ఉన్న హోర్డింగులు, ఫ్లెక్సీలు, ఫోటోలను 72 గంటల్లో తొలగించాలని ఆయన అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న వివిధ ప్రభుత్వ శాఖల వెబ్ సైట్, జిల్లా వెబ్ సైట్ లలో మంత్రుల ఫోటోలు, ముఖ్యమంత్రి ఫోటో లను తొలగించాలని అన్నారు. రాజకీయ పార్టీలు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలకు ర్యాలీలు, సభల నిర్వహణకు అనుమతులు నిబంధనల ప్రకారం ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానంలో జారీ చేయాలని ఆయన సూచించారు. ఎన్నికల విధులలో పాల్గొనే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందించే విధంగా వారి సమాచారాన్ని ముందస్తుగా సేకరించాలని, ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది వివరాలు పక్కాగా నమోదు చేయాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల జారీలో ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో అక్రమ నగదు, మద్యం ఇతర ప్రలోభాలకు ఓటర్లు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, జిల్లాలలో అవసరమైన మేర చెక్ పోస్టులు ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని, ఆధారాలు లేకుండా 50 వేలకు మించి నగదు ఎవరు ఎన్నికల దృష్ట్యా తీసుకోని వెళ్ళవద్దని అన్నారు. ఎన్నికల సందర్భంగా నిర్వహించే తనిఖీలలో నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, సదరు జప్తు పై ఎక్కడ అప్పీల్ చేయాలో ఆ వివరాలు రశీదులో నమోదు చేయాలని అన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించిన ప్రకటనలకు అనుమతి వెంటనే అందించే విధంగా ఎంసిఎంసి పని చేయాలని అన్నారు. శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించి రిపోర్ట్ లు ప్రతి రోజూ సమర్పించే విధంగా జిల్లాలో వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సందర్భంగా సామాజిక మాధ్యమాలలో ఎన్నికల యంత్రాంగంపై అపోహలు సృష్టించేలా వచ్చే ఫేక్ న్యూస్ లను ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేసి ఖండించాలని అన్నారు. ఎన్నికల యంత్రాంగంపై నమ్మకం కోల్పోయే విధంగా అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, నూతన కలెక్టరేట్లో ఎన్నికల నిర్వహణ కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, అందులో అవసరమైన మేర సిబ్బంది, వసతులు కల్పించాలని అన్నారు. అధికారులు తమకు కేటాయించిన విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు.

ఈ సమావేశంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీఓ సన్యాసయ్య, సిపిఓ శ్రీనివాస్, ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డ్ కాదు.. భూమి పట్టా నే అంటున్న బాదిత రైతులు....





**సి కే న్యూస్ (మార్చ్ 16)**తమ తాతల కాలం నుండి తమ పట్టా భూమిలో సేద్యం చేసుకుంటూ జీవిస్తున్నామని, చనిపోయిన తమ తాత, నానమ్మ ల పూర్వకుల సమాధులు ఈ భూమిలో ఉన్నాయని తమది పట్టా భూమిని వక్ఫ్ బోర్డు భూమి గా తప్పుడు ప్రచారం చేయడం సరైనది కాదని బాదిత రైతులు మారెళ్ల రాములు,మారెళ్ల నర్సింగరావు లు అన్నారు. శనివారం కొలనుపాక గ్రామం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..తమ కుటుంబ సభ్యుల పూర్వీకుల సమాధులు సైతం ఈ భూమిలోనే ఉన్నాయని 1954 నుండి ఇప్పటివరకు పంటలు పండిస్తూన్నామని బోరు బావి విద్యుత్ బిల్లులు నాటి నుండి నేటివరకు ఉన్నాయని తెలిపారు.తమ భూమి అని నిర్ధారణ చేసే రెవెన్యూ రికార్డుల ఆధారాలను మీడియా కు శనివారం విడుదల చేసారు.ఇటీవల కొందరు తమ భూమి వక్ఫ్ బోర్డు భూమి అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని.భాదిత రైతులు ఆలేరు మండలం కొలనుపాక లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. తరతర కాలం నుంచి తాతలు, తండ్రులతో పాటుగా తాము ఈ భూమినే సేద్యం చేసుకుంటున్నామని,పట్టా భూమిని కావాలనే కొంతమంది వక్ఫ్ బోర్డు భూమిగా కావాలనే చిత్రీకరిస్తున్నారని ఆరోపించారు. కొలనుపాక గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 1646 లో 11 ఎకరాల 23 గుంటలు,1647 లో 2 ఎకరాల 15 గుంటలు 1950 సంవత్సరం నుండి తమ కుటుంబమే కాస్త, కబ్జా కలిగి ఉన్నామని అందుకు సంబంధించిన అన్ని పత్రాలకు సంబందిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయన్నారు.నాటి పట్టాదారుడైన సైదా బందేల్లి ద్వారా రక్షిత కౌల్దార్ చట్టం ప్రకారం తమ తాత మారెళ్ల లక్ష్మి నర్సయ్య కు వచ్చిందని తహశీల్దారు రెవెన్యూ రికార్డులలో కాస్రా పహాణీల్లో ఇప్పటికి పట్టా భూమిగా నమోదై ఉందని వివరించారు.నాటి నుండి మా తాత మారెళ్ల లక్ష్మి నర్సయ్య పేరు కబ్జా, అనుభవదారుగా వస్తుంటే 1973-74 సంవత్సరంలో పట్టాదారుల కాలంలో ఉన్న సైదా బందేల్లి పేరును తొలగించి.కొలనుపాక మసీద్ కమిటీ పేరును అక్రమంగా నమోదు చేసారని అన్నారు. రెవెన్యూ అధికారులు పట్టాదారుడుగా ఉన్న సైదా బందేల్లి పేరును ఎందుకు తొలగించారో మసీదు కమిటీ అని ఎందుకు నమోదు చేసారో అందుకు గల ఆధారాలు ఏమి లేవన్నారు ఇందుకు గల సాక్షాదారాలు తమ వద్ద ఉన్నాయని 1987 సంవత్సరంలో భువనగిరి న్యాయస్థానంలో %ాం చీశీ% . 22/1985 ప్రకారం భూమి రక్షిత కౌలుదారు భూమేనని జడ్జిమెంట్ జారీ చేసిందన్నారు. మరొకసారి %శీం అశీ%.180/1997 ద్వారా భువనగిరి న్యాయస్థానం తమకు అనుకూలంగా ఇంజక్షన్ ఆర్డర్ సైతం మంజూరు చేసిందన్నారు.1998లో అప్పటి భువనగిరి సబ్ కలెక్టర్ ప్రవీణ్ ప్రకాష్ %ా. తీ. దీ%/325/98 ద్వారా రక్షిత కౌలుదారు చట్టం ప్రకారం మారెళ్ళ లక్ష్మీనర్సయ్య వారసులకు పట్టాదారు పాస్ బుక్కులు మంజూరు చేయాలని ఉత్తర్వులు కూడా జారీచేయగా ఈ సమయంలోనే తమ తండ్రి మారెళ్ళ పెద్ద రాములు ను కిడ్నాప్ చేసి నేటి వరకు వార్షిక లేకుండా చేశారని ఈ విషయమై ఘట్కేసర్ పోలీస్టేషన్లో అప్పట్లో కేసు నమోదు చేశామన్నారు గత రెండేళ్ళ క్రితం కొంతమంది మీ భూమి మీకే ఇస్తామంటూ తమకు రెండు కోట్ల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారన్నారు.వారికి డబ్బులు ఇవ్వకుంటే దౌర్జన్యంగా మా భూమి పైకి వచ్చి మమ్మల్ని బెదిరింపులకు గురి చేయడంతో %ఫీ×= చీశీ% . 23/2022 ద్వారా వారి పై పోలీసులు కేసులు నమోదు చేసారన్నారు.ఎలాంటి ఆధారాలు,రికార్డులు లేనప్పటికీ తప్పుడు పత్రాలతో జిల్లా కలెక్టర్ ను సైతం తప్పుదోవ పట్టిస్తున్నారని ప్రస్తుతం హైకోర్టులో 5779/2023 రిట్ పిటీషన్ కేసు పెండింగ్లో ఉండగా వక్ఫ్ బోర్డు భూమి అని జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు ఎలా చేస్తారని అన్నారు.ఈ భూమికి సంబంధించిన అన్ని సాక్షాధారాలు, రికార్డులు తమ వద్ద ఉన్నాయని జిల్లా కలెక్టర్ ప్రత్యేక విచారణ చేసి సుమారు 80 సంవత్సరాలకు పైగా కబ్జా లో ఉండి సేద్యం చేస్తున్న తమకు పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేయాలని కోరారు..

## ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేయాలి : కలెక్టర్ గౌతమ్



**సి కె న్యూస్ ఖమ్మం, మార్చి 16:**ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటుచేసి, కనీస మౌళిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. శనివారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపిడివోలు, ఎంపీవోలు, ఏపీఎంలతో మహిళాశక్తి కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను స్వశక్తి మహిళా సంఘాలకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. ఈమేరకు ప్రతీ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేయాలని, కమిటీకి మహిళా సంఘం నాయకురాలు అధ్యక్షురాలిగా, హెచ్ఎం మెంబర్ కన్వీనర్ గా ఉంటారని తెలిపారు. గ్రామంలో రెండు, మూడు సంఘాలు ఉంటే పాఠశాలకు సమీపంలోని సంఘానికి తొలుత అవకాశం ఇవ్వాలని సూచించారు. ఆ తర్వాత రెండేళ్లకు కొనసాగే కమిటీలో విద్యార్థుల తల్లులను సభ్యులుగా ఎంపిక చేయాలని ఆయన అన్నారు. కమిటీ పేరిట బ్యాంక్ ఖాతా తెరవాలని ఆయన సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు కావలసిన వసతులు ఏం కావాలో నివేదికను రూపొందించుకొని, వాటిని సమకూర్చుకోవాలన్నారు. తరగతి గదిలో సరిపోను వెలుతురు వుండేలా ఎల్ఇడి లైట్లు, మంచి గాలి వచ్చే విధంగా కంపెనీ ఫ్యాన్లు అమర్చాలన్నారు. వేసవి సెలవులు తర్వాత విద్యార్థులు మళ్ళీ తిరిగి స్కూల్ కు వచ్చే సమయానికి మొత్తం మార్పు రావాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ కుట్టే బాధ్యతను సైతం స్వశక్తి మహిళా సంఘాలకు కేటాయిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా యూనిఫాం కుట్టే సామర్థ్యం కలిగిన మహిళా సంఘాలను గుర్తించి ఆర్డర్ ఇవ్వాలని సూచించారు. ఇక తాగునీటి సౌకర్యం, తరగతి గదుల మరమ్మతులు, టాయిలెట్లను వినియోగంలోకి తీసుకురావడం, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం, విద్యుత్ వసతుల కల్పన బాధ్యతలను జూన్ 10వ తేదీలోగా అమ్మ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టాల్సి ఉంటుందని తెలిపారు.

సమావేశంలో అదనపు కలెక్టర్ లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, జిల్లా విద్యా శాఖధికారి సోమశేఖర శర్మ, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా పరిషత్ సిఇఓ వినోద్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చెప్పిన ప్రతి మాట.... ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటాం

- రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- నేలకొండపల్లి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటన
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**సి కె న్యూస్,నేలకొండపల్లి :** చెప్పిన ప్రతి మాట.... ఇచ్చిన ప్రతి హామీ కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుంటుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలం చెన్నారంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. చెరువుమదారం గ్రామంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన , కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. పైనంపల్లిలో ఓ వివాహ వేడుకకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోపే ఐదు గ్యారెంటీ లను అమలు చేశామన్నారు. ఎన్నికల కోడ్ ముగిశాక మరో హామీని కూడా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లోఎంపీపీ వజ్జ రమ్య, శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, కుక్కల హనుమంతరావు, మామిడి వెంకన్న, వెన్నపూసల సీతారాములు, కొడాలి గోవింద రావు, అరేకట్ల గురవయ్య, ఈపూరి శ్రీనివాస రెడ్డి, రాము, బట్ట పోతుల కిరణ్, పుల్లయ్య, సైదులు, వెంకటేశ్వరరావు, అంజని, నాగరాజు, రమేష్, కట్టేకొల సుధాకర్, మైసా శంకర్, బొడ్డు బొందయ్య, మదార్, శ్రీను, రామారావు, సుభాని తదితరులు ఉన్నారు.

# పాలేరు నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి చర్యలు చేపడతాం:పొంగులేటి



**సి కె న్యూస్,ఖమ్మం, మార్చి 16:** పాలేరు నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మంత్రి పాలేరు నియోజకవర్గంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపలు చేశారు. కూసుమంచి మండల కేంద్రంలో రూ. 28.80 లక్షలతో చేపట్టే (6) అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, జీళ్ళచెరువు గ్రామంలో రూ. 57.80 లక్షలతో చేపట్టే (8) అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామం వద్ద రూ 20 కోట్ల వ్యయంతో చేపట్టే రాజేశ్వరపురం- చెన్నారం- పోలారం- జక్కేపల్లి ఆర్ అండ్ బి రహదారి విస్తరణ, పటిష్ట పరుచు పనులకు, చెరువుమాధారం గ్రామంలో రూ. 20 లక్షలతో చేపట్టే (4) అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 1వ డివిజన్ కైకొండాయగూడెం వద్ద రూ. 1 కోటి వ్యయంతో చేపట్టే సిసి రోడ్, సైడ్ కాల్వల నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పనులు ప్రారంభించిన అంతర్గత రోడ్ల నిర్మాణాలు రాబోయే 2 నెలల్లో, వేసవిలోగా పూర్తి చేయాలన్నారు. అభయహస్తం ద్వారా ఇచ్చిన 6 గ్యారంటీల్లో ఇప్పటికే 5 గ్యారంటీలు అమలుచేశామన్నారు. ఎన్నికల కోడ్ వల్ల 6వ గ్యారంటీ అమలు కాలేదని, కోడ్ తర్వాత ఆ హామీని పేదవాడి ఇంటికి చేరుస్తామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ 48 గంటల్లోనే 2 హామీలు అమలు చేసినట్లు ఆయన అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించినట్లు, గడచిన 98 రోజుల్లో 29 కోట్ల మంది ఆడబిడ్డలు ఉచిత ప్రయాణాలు చేసినట్లు ఆయన అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదవారికి రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామన్నారు. రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నట్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. తెల్ల రేషన్ కార్డులు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లను మొదటి విడతగా స్థలం ఉన్నవారికి రూ. 5 లక్షల చొప్పున అందజేయనున్నట్లు, రెండో విడతలో స్థలంతో పాటు, ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు ఇవ్వనున్నట్లు ఆయన అన్నారు. ఇంకనూ రావాల్సిన వారందరికీ పెన్షన్లు అందజేస్తామన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ 75 రోజుల్లోనే 31 వేల ఉద్యోగ నియామకాలు చేసినట్లు ఆయన తెలిపారు. టీఎస్ పిఎస్సి ని ప్రక్షాళన చేసి, గ్రూప్-1 నుండి గ్రూప్-4 వరకు వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చినట్లు ఆయన అన్నారు. మెగా డిఎస్సి ప్రకటించి, 11062 ఉద్యోగ నియామకాలు చేపట్టనున్నట్లు మంత్రి అన్నారు. రాబోయే సంవత్సర కాలంలో పాలేరు నియోజకవర్గంలో ప్రతి గ్రామం, ప్రతి కాలనీలో ఒక్క మట్టి రోడ్డు లేకుండా అన్ని సిసి రోడ్ల నిర్మాణం చేయనున్నట్లు ఆయన తెలిపారు. త్రాగునీరు, సాగునీరు సమస్యలను శాశ్వతంగా పరిష్కరించనున్నట్లు, విద్య, వైద్య రంగాల్లో అభివృద్ధి పర్చనున్నట్లు ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణ లాల్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.